Rged N.o 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Es 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగా పి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

కళాస్రవంతి - చిక్కడపల్లి
వారి సహాయార్థము
మంజీరా ఫిల్మ్స్ వారి:
"చివరకు మిగిలేది"
నటీనటులు: సావిత్రి, ప్రభాకరరెడ్డి, బాలయ్య, శాంతారావు, రమణారెడ్డి.
అశోక్ - హైద్రాబాద్ లో
18 అక్టోబరు ఉదయం 8.30 గం॥ లకు
రేట్లు: రు. 1/- మరియు రు. లు 1-50.

100269

సంపుటి 17 సంచిక 318 • హైద్రాబాదు 17—10—1964 శనివారం • 4 పేజీలు 7 పైసలు

సోవియట్ నాయకత్వంలో ప్రధానమైన మార్పులు

క్రుశ్చేవ్ రాజీనామా, ప్రధానిగా కోసిగిన్ పార్టీ కార్యదర్శిగా బ్రెజ్నేవ్ నియామకం

మాస్కో, అక్టోబరు 16

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానికీ, ప్రధానమంత్రి పదవికీ శ్రీ క్రుశ్చేవ్ రాజీనామా ఇచ్చారు. పార్టీనాయకుడుగా క్రుశ్చేవ్ స్థానే లియోనిడ్ బ్రెజ్‌నేవ్, ప్రధానమంత్రిగా అలెక్సీ కొసిగిన అధికారంలోనికి వచ్చారు.

తన వయస్సు పెరుగుతున్న దృష్ట్యా, ఆరోగ్యం క్షీణిస్తున్న కారణముగా అధికార బాధ్యతలనుండి తనని వైదొలగించవలసినదిగా క్రుశ్చేవ్ రాజీనామాలో కావించిన విజ్ఞప్తిని పార్టీ సెంట్రల్ కమిటీ పరిశీలించి పైనిర్ణయాలు గైకొన్నది.

గత 11 ఏళ్ళుగా బ్రెజ్నేవ్, కోసిగిన్ క్రుశ్చేవ్‌తోనన్ని హిత సంబంధం కలిగి ఉన్నారనీ, అయితే, ఈ ఆకస్మికమార్పులకు గల కారణమేమిటో తెలిస్తేగాని భవిష్యత్తులో రష్యా విధానాలు ఎలా మారేదీ ఊహించడం సాధ్యంకాదనిపశ్చిమ దేశాల పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

ఈ హఠాత్మార్పులు కల్గడానికి ఒక రోజు ముందు క్రుశ్చేవ్ పదవీచ్యుతుడు కావించబడుతున్నాడన్న ధ్రువీకరింపబడని వదంతులు మాస్కోలో వ్యాపించినవి కూడా.

క్రుశ్చేవ్ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందన్న విషయం సూచనప్రాయంగా కూడా అంతకుముందు తెలియరాలేదు. ఈ హఠాత్మార్పుల వెనుక ఎలాంటి రాజకీయ శక్తులు పనిచేస్తున్నాయో అన్న విషయమై వెంటనే ఊహాగానాలు బయలుదేరాయి.

క్రుశ్చేవ్ రాజీనామా గురించి టాస్ రెండు ప్రకటనలు కావించినది.

ఒక దాంట్లో, అనారోగ్యకారణాలుగా అధికార బాధ్యతలనుండి తనను విముక్తి పర్చవలసినదిగా స్వయంగా క్రుశ్చేవ్ కోరాడని దాన్ని పార్టీ సెంట్రల్ కమిటీ ప్రాథమిక సమావేశం పరిశీలించి ఆమోదించినదనీ; మరో ప్రకటనలో సోవియట్ అధిష్ఠాన వర్గం కూడా ఆవిజ్ఞప్తిని పరిశీలించినదనీ ప్రధానమంత్రిగా కొసిగిన్‌ను నియమించినదనీ ఆ ప్రకటన పేర్కొన్నది.

ఏకగ్రీవ నిర్ణయం ద్వారా సుప్రీం సోవియటు క్రుశ్చేవ్‌ను వైదొలగించి కొసిగిన్‌ను నియమించినదని కూడా పేర్కొనబడినది. సెంట్రల్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయము గైకొన్నట్లు మాత్రము పేర్కొనబడలేదు. శ్రీ బ్రెజ్నేవ్ మరియు శ్రీ కొసిగిన్ లిరువురూ "క్రుశ్చేవ్ మచ్చుబుగా" పరిగణింపబడినప్పటికీ, మాజీ నాయకుని మాదిరిగా వారు దృఢతరమైన అధికారాలు కల్గిఉండే విషయం విస్పష్టంకాలేదు.

దాదాపు ఏడు సంవత్సరాల కాలంలో ప్రపథమంగా, ప్రధానమంత్రి మరియు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవులు విభజించబడినవి.

సోవియట్ అధ్యక్షుడు అనస్టాస్ మికోయన్‌తో కలసి బ్రెజ్నేవ్, మరియు కొసిగిన్‌లు ఒక విధానాన్ని రూపొందించవచ్చని భావించబడుతున్నది.

సోవియట్ అధ్యక్షుడు అనస్టాస్ మికోయన్‌తో కలసి బ్రెజ్నేవ్, మరియు కొసిగిన్‌లు ఒక విధానాన్ని రూపొందించవచ్చని భావించబడుతున్నది.

క్రుశ్చేవ్ వారసుల వింతప్రకృతులు

క్రుశ్చేవ్ స్థానే ప్రధానమంత్రిగా కొసిగిన్, పార్టీ నాయకుడుగా బ్రెజ్నేవ్ నియమింపబడ్డారు. కొసిగిన్ ఒక బీద కార్మికుడికుమారుడు. యుద్ధానంతరం లెనిన్గ్రాడ్ లో ప్రముఖ స్థానాన్ని వహించాడు. కొసిగిన్, సౌమ్యుడూ, నిశ్శబ్దుడూ, కొంత విముఖుడూ, సంకోచి.

బ్రెజ్నేవ్ ఉక్కు కార్మికుని కుమారుడు. మనిషి మోటు, క్రుశ్చేవ్ మాదిరిగానే ఉల్లాసి. తమ తమ రంగాలలో "గట్టి మనుష్యులు"గా- పార్టీ బాస్‌గా బ్రెజ్నేవ్ నిశితమైన పాలకుడుగా కొసిగిన్ - పేరొందారు ఇరువురు.

క్రుశ్చేవ్ వయస్సు 70 సంవత్సరాలు కాగా, కొసిగిన్ వయస్సు 60 ఏళ్ళు, బ్రెజ్నేవ్ వయస్సు 58 సంవత్సరాలు.

మాస్కో మార్పులు:-

పెకింగ్ సంతోషపడాల్సిందేమీ లేదని జపాన్ భావన

టోకియో, అక్టోబరు 16

మావ్ సేటుంగ్ పాలనలో చైనా ఉన్నంత నిరంకుశంగా సోవియటు యూనియన్‌లో పరిస్థితులు లేవని అధికారమునుండి క్రుశ్చేవ్ స్వచ్ఛంద విరమణ నిరూపిస్తున్నదని సోవియటు వ్యవహారాల పరిశీలించే జపాన్ రాజకీయ నిపుణులు సూచిస్తున్నారు.

పదవీ విరమణ చేసిన క్రుశ్చేవ్ కోసిగిన్ బ్రెజ్నేవ్ ల సోవియటు ప్రధానిగా సోవియటు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా నియమించినందున వీరిని చైనా నియంత మావ్ సేటుంగ్ అంత సులభముగా అర్థంచేసికొంటారని తలవడానికి తావులేదు.

బ్రెజ్నేవ్ కోసిగిన్‌లు ఇద్దరూ క్రుశ్చేవ్ మనుష్యులేనని.

సోవియటు క్రొత్త నాయకత్వము చేతులలో రష్యా విదేశ సంబంధాలు యథారీతిగానే ఉంటాయని జపాన్ నిపుణులు భావిస్తున్నారు క్రుశ్చేవ్ హయాములో వలెనే సోవియటు యూనియన్ శాంతియుత సహజీవన విధానాన్ని అనుసరిస్తూ ఉండగలదు.

శాంతియుత సహజీవన విధానంలో మాత్రం పెకింగ్‌తో సోవియట్ యూనియన్ రాజీపడేది ఉండబోదు. సోవియట్ ఉన్నతాధికారవర్గంలో మరికొన్ని మార్పులు వచ్చినా పెకింగ్ వర్గాలకు కలిగే సంతోషం ఏమీ ఉండదు. ప్రస్తుతం సోవియట్ ఆధీనంలో గల జపాన్ దీవులు త్వరగా జపాన్‌కు అప్పజెబుతాయని గూడా జపాన్ వర్గాలు భావించడం లేదు. యునైటెడు స్టేట్సు ఓకినావాను జపాన్‌కు అప్పగించిన రష్యా తన ఆధీనంలోగల జపాన్ దీవుల పదబుకోగలదని ఈవరకే స్పష్టం చేయబడింది.

క్రుశ్చేవ్ రాజీనామావల్ల మాస్కో వాషింగ్‌టన్ సంబంధాలపై కూడా కొంత ప్రభావం ఉండక పోదు.

రఘుపతి వెంకటరత్నం నాయుడు శతతమ జయంత్యుత్సవ కమిటీ

హైదరాబాద్, అక్టో 16

రఘుపతి వెంకటరత్నం నాయుడు శతతమజయంతి ఉత్సవాల కమిటీ విరాళాలకై విజ్ఞప్తి చేసింది. ఇంతవరకు ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం రు 12500 విరాళాన్ని ఇచ్చింది.

హెచ్. ఎస్. సి. బహుళార్థ సాధక పరీక్షలు

హైదరాబాదు, అక్టో 16

1964 అక్టోబరు 19వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తెలంగాణా ప్రాంతపు హెచ్. ఎస్. బహుళార్థ సాధక పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు హాల్ టిక్కెట్లను ఆయా పాఠశాలలకు పంపించడం జరిగింది.

ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరూ తమ తమ హాల్ టికెట్లను సదరు పాఠశాల నుంచి పొందవలసినదిగా విజ్ఞప్తి.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

హైదరాబాద్, అక్టో 16

వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయము ఆవరణలో ఆంధ్ర విశ్వవిద్యాలయ 88వ స్నాతకోత్సవం డిసెంబర్ 12వ తేదీ వగలు 8 గంటలకు జరుగుతుంది.

ఇండియా-సోవియట్ సంబంధాలు

న్యూఢిల్లీ, అక్టో 16

సోవియటు నాయకత్వంలో వచ్చిన మార్పుల దృష్ట్యా ఇండియా సోవియటు యూనియన్ స్నేహ సంబంధాలలో ఎట్టి మార్పులు జరబోవని భావింపబడుతున్నది.

సోవియట్ నూతన ప్రధాని కోసిగిన్ భారత నాయకులు శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్‌ను స్వయంగా ఎరుగుదురు. కీ॥శే॥ పండిత నెహ్రూ అంత్యక్రియలు జరిగినప్పుడు కోసిగిన్ ఢిల్లీకి వచ్చారు. ఢిల్లీ నుండి మాస్కోకు వెళ్ళిన తరువాత తరం భారతదేశపు నూతన నాయకులు నెహ్రూ విధానాలనే అనుసరించగలరని తనకు పూర్తి విశ్వాసమున్నదని ప్రకటించారు.

రష్యా-చైనా సంబంధాలలో సర్దుబాట్లు సంభవమా?

మాస్కో 'మార్పుల' వల్ల భారత్-రష్యా సంబంధాలపై కలుగబోయే ప్రభావం

న్యూయార్కు, అక్టో 16

సోవియట్ ప్రధానికృశ్చేవ్ రాజీనామా వల్ల అంతర్జాతీయ రాజకీయ సంబంధాలలో ఎట్టి పరిణామాలుకల్గుతాయి. ఇటువంటి ప్రశ్నలన్ని వేయగలదనేది ఇంకా వేచిచూడవలసిన విషయముగానే సమితి రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి:

అమెరికా ప్రభుత్వవర్గాలు మాత్రం క్రుశ్చేవ్ రాజీనామావల్ల సోవియటు అంతరంగిక లేదా విదేశీ విధానంలో గొప్పమార్పులను తీసుకొని రాజాలదని ఏవైనా స్వల్పమైనమార్పులుంటే ఉండవచ్చని తలుస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి స్థాయిలో మాత్రం సోవియట్ విధానాలు పూర్వమంత సామరస్యపూర్వకంగా ముస్తుందు ఉండకపోవచ్చన్న అభిప్రాయం గూడా వ్యాప్తి చెందుతున్నది.

క్రుశ్చేవ్ స్థానే ఇప్పుడు అధికారములోనికి వచ్చిన కొసిగిన్ బ్రెజ్నేవ్‌లు క్రుశ్చేవ్ స్వంత మనుష్యులైనప్పటికీ స్వల్పకాలం మాత్రం సోవియటు విధానాలలో మార్పులుండకపోయినా ముస్తుందు మార్పులు రావచ్చని మరికొన్ని వర్గాలు ఊహిస్తున్నాయి. ఈ విధంగా మార్పులు రావచ్చని చెప్పడానికి ఆధారంగా క్రుశ్చేవ్ అధికారంలోనికి వచ్చేవరకు స్టాలిన్ మనిషి అనే ప్రతీతి ఉండెనని కాని క్రుశ్చేవ్ సోవియట్ ప్రధాని అయ్యాక చాలా మౌలికమైన మార్పుల తెచ్చాడని ఈ వర్గాలు సూచిస్తున్నాయి.

క్రుశ్చేవ్ రాజీనామాకు కారణముగా చెప్పబడిన వృద్ధాప్యం అనారోగ్యం కేవలం సాకులు మాత్రమేనని అతని వ్యతిరేకవర్గాల ప్రాబల్యం పెరుగడంవల్లనే అధికారంనుండి తప్పుకున్నాడని క్రెమ్లిన్ అధికార వర్గములో వచ్చిన ఈ మార్పు పెకింగ్‌కు విజయమని మరికొందరంటూన్నారు.

సోవియట్ - చైనా సంబంధాలు తిరిగి పూర్వపు స్థాయికి క్రుశ్చేవ్ రాజీనామావల్ల రాకపోయినా కొంత సమన్వయం సాధింపబడే అవకాశం ఉన్నదని మాస్కో అధికారవర్గంలో వచ్చిన ఈ మార్పు ప్రభావం ఇండియా - రష్యా సంబంధాలపై కొంత ఉండక తప్పదని తలచబడుతున్నది.

చైనా పత్రికలో క్రుశ్చేవు రాజీనామా వార్త

పెకింగ్, అక్టోబరు 16

చైనా కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక "పిపుల్స్ డైలీ" సోవియటు ప్రధాని క్రుశ్చేవ్ రాజీనామా వార్తను నేడు రెండవ ప్రముఖ వార్తగా ప్రకటించింది. ప్రత్యేక పరిశ్రమలో చైనా సాధించిన విజయాన్ని ప్రధాన వార్తగా ప్రకటించింది.

టాస్ వార్తాసంస్థ విడుదల చేసిన క్రుశ్చేవ్ రాజీనామా వార్తను ఎట్టి వ్యాఖ్యలు లేకుండానే ఈ పత్రిక ప్రచురించింది. ఈ వార్త చైనా ప్రభుత్వానికి విదేశీ దౌత్య ప్రతినిధులకు సంప్రదింపుల మార్పుల్యాల కలిగించింది.

ఫుల్పూరు స్థానానికి పోటీకై శ్రీమతి పండిట్ ఎంపిక

న్యూఢిల్లీ, అక్టోబరు 16

ఉత్తర ప్రదేశ్‌లోని ఫుల్పూరు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి ఉపఎన్నికలో పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థిని నియమించేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజుకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు అధికారమిచ్చినది.

శ్రీమతి విజయలక్ష్మీపండిటును ఫుల్పూరు ఉపఎన్నికలో పోటీకి నియమించడానికి ఈబోర్డు సానుకూల్యముగా ఉందని తెలుస్తున్నది.

అయితే బొంబాయి గవర్నరు పదవికి శ్రీమతి పండిట్ రాజీనామా ఇచ్చినతర్వాత ప్రకటన వెల్వడుతుందని స్వర్గీయ నెహ్రూ ఈ నియోజకవర్గం నుండే పార్లమెంటుకు ఎన్నికయ్యారు

శ్రీమతి పండిట్‌కు బోర్డు నిర్ణయము తెలియజేయబడినట్లు తెలుస్తున్నది.

బెనెట్ కోల్‌మెన్ అండ్ కంపెనీ

న్యూఢిల్లీ, అక్టోబరు 16

బెనెట్ కోల్‌మన్ అండ్ కంపెనీ లిమిటెడ్‌కు కంపెనీ లా చట్టాన్ని అనుసరించి భారత ప్రభుత్వము టైమ్స్ ఆఫ్ ఇండియా సంపాదకుడు ఎన్. జె. నానావ్‌పోరియా ఎకనమికు టైమ్స్ ఎడిటర్ పి ఎస్. హరిహరన్‌ను డైరెక్టర్లుగా నియమించింది.

చైనాచే విజయవంతంగా అణుబాంబు ప్రయోగం

తప్పనిసరి పరిస్థితుల్లోనే తాము అణ్వాయుధాల తయారు చేస్తున్నామని పెకింగ్ ప్రభుత్వం బుకాయింపు

పెకింగు, అక్టోబరు 16

చైనా తొలి అణుబాంబును నేడు విజయవంతంగా ప్రేల్చి చూచినటుల పదచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనా పశ్చిమ భాగంలో పెకింగు కాలమానం 16 అక్టోబరు 8 గంటలకు ఈ బాంబును ప్రేల్చింది. చైనా ఈ బాంబును ప్రేల్చడంతో అణ్వాయుధాలుగల ఐదవరాజ్యంగా తయారైంది. అణ్వాయుధ పాటవంగల మిగతా రాజ్యాలు యునైటెడు స్టేట్సు; బ్రిటన్; సోవియటు యూనియన్; ఫ్రాన్సు.

శక్తిమంతమైన అణ్వాయుధాలు ఏవైనా పనిచేస్తున్నదీ లేనిదీ ఇంకా తెలియరాలేదు కానీ, పార్టీ యొక్క ప్రముఖ సైద్ధాంతికవేత్త మిఖేల్ సుస్లోవ్ ఈ నాయకత్వమార్పులో ప్రధానపాత్రవహించాడని తెలుస్తున్నది

సోవియటు పెర్సిడియం సభ్యుడుగా కూడా క్రుశ్చేవ్ విరమింపజేయబడ్డాడు.

పార్టీ విధానాల అగ్రనిర్ణాయక సంస్థఅయిన ఈ పెర్సిడియంలో అయనకు స్థానంలేకుండా పోయిందని పశ్చిమరాజ్యాల పరిశీలకులు పేర్కొన్నారు.

ఈ చర్య క్రుశ్చేవ్ రాజకీయ గ్రహణాన్ని తెలియజేస్తున్నదని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఈ అణ్వాయుధ ప్రయోగము విజయవంతము కావడము చైనా ప్రజలు తమ దేశాన్ని రక్షించుకోవడానికి చైనా సైనిక శక్తి పెంపొందిపునకు దోహదకారి కాగలదని ప్రపంచ శాంతి రక్షణకు చైనా దోహదముచేసినటులవుతుందని పదచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

ఈ అణ్వాయుధము సైజు, రకము వివరాలను ఈ ప్రకటనలో పేర్కొనడము జరుగలేదు. యునైటెడ్ స్టేట్సు నుండి పెరుగుతున్న అణుయుద్ధ ప్రమాదాన్ని చూస్తూ చైనా సోమరిగా ఉండజాలదని చైనా తనకు కూడా అణ్వాయుధాన్ని ప్రయోగింపలేదని ఈ పరిస్థితులలోనే చైనా తప్పనిసరిగా అణ్వాయుధ ప్రయోగాలు జరిపి అణ్వాయుధాల సృష్టించు కోవలసి వస్తున్నదని పెకింగ్ ప్రభుత్వము సూచిస్తున్నది.

అణ్వాయుధాల నిషేధానికి ప్రపంచపు అన్ని రాజ్యాల శిఖరాగ్ర సమావేశము జరుగాలని చైనా కోరుతున్నదనిగూడా తెలపబడింది.

సీనియరు అధికారుల వైదొలగింపు

శ్రీ క్రుశ్చేవ్‌తో సన్నిహిత సంబంధము కలిగిఉండిన సీనియరు అధికా

(3వ పేజీ చూచుము)

గ్రామాలలో యువకులు పని చేయాలి

యువకులకు ప్రధాని శ్రీ శాస్త్రి సలహా

న్యూఢిల్లీ, అక్టో 16

యువకులు గ్రామాలకు వెళ్ళి రైతులు అధికంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి చేయుటలో ప్రోత్సహించాలని ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి నేడు సలహా ఇచ్చారు. హైదరాబాదు డిక్లరేషను కలుసుకొనడానికి తచ్చిన విద్యార్థి బృందంతో మాట్లాడుతూ గ్రామస్థులతో విద్యార్థులు సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలని తత్ఫలితంగా వ్యవసాయ పద్ధతులను అనుసరించి రైతులు పండించడానికి రైతులు పురికొల్పాలని మనదేశంలో ఆహార ధాన్యాలు అధికంగా పండించడం వల్లనే మనం ఎదుర్కొనే ఆహార సమస్యను పరిష్కరించుకోగలమని ప్రధాని తెలిపారు.

దేశ ఆహార సమస్యే తమను అధికముగా వేధిస్తున్నదన్నారు తాము రైతులో ఉన్నప్పుడు గూడా దేశ ఆహార స్థితిని తెలుసుకొంటూ ఉండినామని చెప్పారు.

కోయ్యగూడెం ధర పెరుగుదల

హైద్రాబాదు, అక్టో 16

కొబ్బరినూనె ఇంతవరకు రు 2-60 కిలో అమ్మబడుతూ ఉండెను. ఇప్పుడది నాల్గురూపాయలకు పెరిగింది.

బ్రిటనులో కన్సర్వేటివ్ పార్టీ పతనం; లేబరుపార్టీకి అధికార సంక్రమణ

లండన్, అక్టోబర్ 16

బ్రిటిష్ జనరల్ ఎన్నికలలో అతి స్వల్ప మెజారిటీతో గెల్చిన లేబర్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చింది.

లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డు విల్సన్ నేడు క్రొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి అంగీకరించారు.

ఎలిజబెత్ రాణి కన్సర్వేటివు నాయకుడు సర్ అలెక్ డగ్లస్ హోం మంత్రిమండలి సమర్పించిన రాజీనామాను ఆమోదించి క్రొత్తప్రభుత్వాన్ని ఏర్పరచుటకు విల్సన్‌ను ఆహ్వానించింది.

బ్రిటిష్ కామన్స్ సభకు గల మొత్తము 630 స్థానాలలో ఇంకా ఏడు స్థానాల ఫలితాలు వెల్లడి కావలసి ఉన్నాయి. ఇప్పటివరకు కామన్స్ సభకు ఎన్నికయిన కన్సర్వేటివ్‌లు మరియు లిబరల్స్‌కన్నా నాలుగు స్థానాల మెజారిటీ మాత్రమే లేబర్ పార్టీకి ఉన్నది. ఆధునిక బ్రిటిష్ చరిత్రలో ఇంత కొద్ది మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పరచడము ఇదే తొలిసారి.

బ్రిటిష్ రాణితో హెరాల్డు విల్సన్ సమావేశము మొత్తము 22 నిముషాల సేపు జరిగింది. బ్రిటిష్ జనరల్ ఎన్నికలలో లేబర్ పార్టీ విజయముతో 13 సంవత్సరాలనుండి కొనసాగుతున్న కన్సర్వేటివ్ పాలన అంతమైంది.

హెరాల్డు విల్సన్ వయస్సు 48 సంవత్సరాలు ఈనాటి ఈశతాబ్దములో బ్రిటిష్ ప్రభుత్వపుపిన్నవయస్కుడగు ప్రధాని కాగలడు.

210 బస్తాల వరిధాన్యం పట్టుబడి

కరీంనగర్, అక్టో 16

హుజూరాబాదు తాలూకాలో గంగారాంపూర్ నివాసి గోలి రాజమౌళి ఇంట ప్రభుత్వానికి తెలియకుండా దాచబడిన 210 బస్తాల వడ్లు కనుగొనబడినవి. పోలీసులు కేసు రిజిస్టరుచేసుకొని భారత రక్షణ నిబంధనల క్రింద తగు చర్య తీసుకొనుటకు కోరనయినది.

ఢిల్లీకి రాష్ట్రపతిచేరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 16

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో రెండు దినాలుగడిపి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు.

హైదరాబాద్‌లో తేరుంపేట విమానాశ్రయమందు రాష్ట్రపతికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు పట్టంశాను పిళ్ళై ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి మేయరు ఎం. ఆర్. శ్యామరావు వీడ్కోలు ఇచ్చారు.

నాసర్, టిటో చర్చలు

కైరో, అక్టోబరు 16

సోవియటు ప్రధానిత్వము నుండి క్రుశ్చేవ్ వైదొలగినందుగూర్చి యుగోస్లావియా అధ్యక్షులు జోసెఫ్ బ్రోజ్ టిటో గత రాత్రి చర్చించారు

వీరిద్దరూ నిన్నరాత్రి నాసర్ ఇంట సమావేశమైనట్లు కైరో రాజధాని వార్త వారించింది

మార్షల్ టిటో నేడు పైపెచ్చు మీదుగా బెల్ గేడ్ వెళ్ళిపోయారు. క్రుశ్చేవ్ రాజీనామా వార్త ఇక్కడి అధికార వర్గాలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. క్రుశ్చేవ్ హయాములోనే మాస్కో-కైరో స్నేహ సంబంధాలు సన్నిహితమైనాయి.

మీరు బలహీనత కల్గి యున్నారా!

బలము ఉత్సాహము యౌవనము పొందుటకు గానీ, స్త్రీ పురుష సంబంధరహస్య సుఖ సంబంధ వ్యాధుల నివారణ కొరకు గానీ మీరు స్వయంగా వెంటనే డా॥ రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిష్టర్డ్)గారిని వేళలు ఉ॥ 8-00 గం. నుంచి రాత్రి 8-00 గం. వరకు సంప్రదించండి.

జగజీత్ డిస్పెన్సరీ

న్యూ ఆగాపురరోడ్,
నాంపల్లి, హైద్రాబాద్.

జమ్మివారి లివర్‌క్యూర్

విద్దలయొక్క లివర్ మరియు, స్ప్లీన్ వ్యాధులకు ప్రత్యేక ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మద్రాస్-4.

రాష్ట్రంలో నువ్వుపంట

హైదరాబాదు, అక్టోబరు 16

ఆంధ్రప్రదేశ్‌లో 1964 జూలై నెలాఖరునాటికి 4,52,400 ఎకరాలలో నువ్వు పంటచేసినట్టు అంచనా. క్రిందటి సంవత్సరం ఇదేకాలంలో 4,49,600 ఎకరాలలో యీపైరు వేయడం జరిగింది.

గత 5 సంవత్సరాలకు లెక్కగట్టిన సగటు విస్తీర్ణం 4,50,100 ఎకరాలు. అంటే యీ సంవత్సరం రాష్ట్రంలో నువ్వుపైరువేసిన విస్తీర్ణం గత సంవత్సరపు అంచనా విస్తీర్ణం కంటే గడచిన 5 సంవత్సరాల సగటు విస్తీర్ణంకంటే కూడా ఒకశాతం అధికం.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, కరీంనగరు అదిలాబాదుజిల్లాలలో నువ్వుపంట ముఖ్యమైనది. రాష్ట్రం మొత్తంమీద యీ పైరుక్రింద వున్న విస్తీర్ణంలో సుమారు 72 శాతం విస్తీర్ణం యీ జిల్లాలలో ఉంది.

కర్నూలు, కడప, మెదకు, కరీంనగరు జిల్లాలలో నిరుడువేసినంత విస్తీర్ణములోనే యీయేడుకూడా యీ పైరునువేయగా విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి గుంటూరు. అనంతపురం, హైదరాబాదు, మహబూబ్‌నగరం, అదిలాబాదుజిల్లాలలో నిరుటికంటే ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతాజిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేశారు.

తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు, నిజామాబాదు, మెదకు, మహబూబ్‌నగరుజిల్లాలలో పప్పాలు ఆలస్యంగా పడినట్టు, అవి తగినంతగా కురవనట్లు తెలుస్తున్నది.

తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు, నిజామాబాదు, మహబూబ్‌నగరుజిల్లాలలో విత్తనాలు ఆలస్యంగా వేసినట్లుకూడా తెలుస్తున్నది. ఇతర జిల్లాలలో యీసంట పరిస్థితి సాధారణముగా సంతృప్తికరంగా ఉంది.

పొందూరు నియోజక వర్గం ఉపఎన్నిక

హైదరాబాదు, అక్టోబరు 16

పొందూరు నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసనసభకు ఎన్నికయిన శ్రీ కె. పున్నయ్య తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినందువల్ల ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఒకఖాళీ ఏర్పడింది.

ఈ ఖాళీని భర్తీచేయడానికయి ఆంధ్రప్రదేశ్‌లోని నిమ్న జాతులకు చెందిన ఒక వ్యక్తిని శాసన సభ్యునిగా 1964 నవంబరు 27వ. తేదీలోగా ఎన్నుకోవలసిందిగా ఎన్నికలసంఘం యీ నియోజక వర్గంవారిని కోరింది.

పొందూరు నియోజకవర్గంనుంచి జరుగవలసివున్న ఉపఎన్నికకు ఎన్నికల సంఘం దిగువ తేదీలను నిర్ణయించింది -

ఎ- 1964 అక్టోబరు 24-అభ్యర్థి వివరాలను దాఖలు చేయడానికిఆఖరు తేది. బి-1964 అక్టోబరు 26 అభ్యర్థి వివరాల పరిశీలన జరిగే తేది. సి-1964 అక్టోబరు 29-అభ్యర్థి వివరాల ఉపసంహరణకు చివరి తేది డి 1964 నవంబరు 22 వ. తేదిన అవసరమైతే పోలింగు జరుగుతుంది. ఇ. 1964 నవంబరు 27వ తేదీలోగా యీ ఎన్నికపూర్తి చేయబడాలి.

పోలింగు జరిగే పక్షంలో అది ఉదయము 8 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు జరుగుతుంది.

చాంద్రమానము సం॥ అశ్వయుజ శు॥ ఏకాదశి వ. 3-22 శతభిషం తె. 4-48 ఉ. వ. 11-31 మొ॥ 1-40వరకు మత్తుతయ ఏకాదశి (శాలివాహన శకము 25-7-1886) 17-10-1964. శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

17 అక్టోబర్ 1964
శనివారము

ఇండియా- పాకిస్తాన్ సంబంధాలు

—×—

కైరోలో జరిగిన అలీన రాజ్యాధినేతల సమావేశము ముగిసిన తరువాత ఢిల్లీకి బయలుదేరుచు మార్గ మధ్యములో కొన్ని గంటలసేపు కరాచీలో ఆగి భారత ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్ ఖాన్‌తో సంభాషణలు జరిపినారు. పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ ఆయూబ్ ఖాన్‌తో భారత ప్రధానమంత్రి శ్రీలాల్ బహద్దూర్ శాస్త్రి సంప్రదింపులు జరుపడము యిది ప్రథమ పర్యాయము. శ్రీ శాస్త్రి కరాచీలో ఆగినది కొన్ని గంటలు మాత్రమే; అక్కడ ఉన్న కొద్ది గంటల కాలములో యెక్కువ సమయము శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి పాకిస్తాన్ అధ్యక్షునితో సంభాషణల కొరకే వినియోగించినారు. ఈ కొద్ది సమయములో జరిగిన సంభాషణలలో మన రెండు దేశాల మధ్యనున్న సమస్యలన్నిటిమీద సుదీర్ఘమైన చర్చలుగాని, సంప్రదింపులుగాని జరుగడానికి అవకాశము లేదు. మొన్న కరాచీలో జరిగిన కొద్ది సేపటి సమావేశము భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహద్దూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు మిస్టర్ అయూబ్‌ఖాన్‌ల మధ్య వ్యక్తిగత సంబంధాలను యేర్పరచుకొనవలెనని తమ ఉద్దేశ్యమని చెప్పుచునే మరొకవైపున మనకు వ్యతిరేకమైన కార్యకలాపాలను జరుపడము, వెన్నుపోటు పొడువడము పాకిస్తాన్ పాలకుల అలవాటు. మొన్న కైరోలో జరిగిన అలీన రాజ్యాల సమావేశములోగూడ పాకిస్తాన్ కమ్యూనిస్టుచైనాతో చేతులుకలిపి మన దేశానికి వ్యతిరేకముగ పని చేసినది. కమ్యూనిస్టుచైనా- పాకిస్తాన్‌ల అపవిత్ర కలయిక, ఆ రెండు దేశాల కుట్రలు, రహస్య ఒప్పందాలు, కార్యక్రమాలు అమెరికావంటి దేశానికి గూడ ఆందోళనను కలిగించుచున్నవి. అంతేగాక ఆయూబ్‌ఖాన్ బహిరంగ ప్రసంగాలుగూడా మనకు స్నేహపూర్వకముగా లేవు. ఇటీవల ఒక యెన్నికల సభయందు మాట్లాడుచు మిస్టర్ అయూబ్ ఖాన్ భారతీయులను గురించి చెప్పిన మాటలు చాల తీవ్రమైన దూషణలు. నిజానికి మనను యీ విధముగా దూషించిన వారితో సంప్రదింపులకు దిగడము సమంజసము కాదు. కాని యెంతో సహనముతో, శాంత్య ఖిలాషతో మనదేశము సంప్రదింపులకు సిద్ధమగుచున్నది.

అవినీతి నిర్మూలన

—

కొద్దిరోజుల క్రిందట శ్రీమతి ఇందిరా గాంధి ఒక సమావేశములో మాట్లాడుచు యిటీవల దేశములో అవినీతి నిర్మూలన పేరుతో జరుగుతున్న అతి ప్రచారాన్ని, రభసను విమర్శించినది. శ్రీమతి ఇందిరా గాంధి చేసిన యీవిమర్శ మాకు సమంజసముగా కనబడుచున్నది. కొద్ది రోజులనుండి దేశములో అవినీతి నిర్మూలన పేరుమీద జరుగుచున్న కార్యక్రమాలు, పరిణామాలు చాల మందికి ఆశ్చర్యాన్ని కలిగించుచున్నవని చెప్పకతప్పదు. నిజానికి అవినీతి యేరంగములో యే రూపములో, యెక్కడ ఉన్నప్పటికిని దానిని సమూలముగ నిర్మూలించవలసియుండును. అయితే వివిధరంగాలయందు అత్యున్నత స్థానాలు ఆక్రమించిన వ్యక్తులయందు విశృంఖలముగా వ్యాపించియున్న అవినీతిని శాసనము చేయడానికి జరుగుచున్న నిర్దిష్టమైన కార్యక్రమాలేమిటో మాకు అర్థము కావడములేదు. అవినీతి నిర్మూలనను గూర్చి పెద్దపెద్ద ఉపన్యాసాలు వినిపించుచున్నప్పటికిని చాల సందర్భాలలో పదవుల అధిరోహణకు అవినీతి అడ్డురావడము లేదు. కొన్ని సందర్భాలలో అవినీతిగా కనుపించినదే మరికొన్ని సందర్భాలలో నీతిగా చెలామణి కావడ విచిత్రకరమైన విషయము. అవినీతి నిర్మూలన నినాదాలు కొన్ని ప్రత్యేకమైన సమయాలలో మాత్రమే వినిపించుచున్నవనియు, కొందరి రాజకీయ ప్రయోజనాలకొరకు, కొందరు వ్యక్తుల రాజకీయ జీవితాలకు స్వస్తి చెప్పడానికి రాజకీయ ప్రత్యర్థులకు మసిపూసి వారికి ప్రజల యెదుట పరాభవము కలిగించడానికి మాత్రమే యీ నినాదాల ఉపయోగించబడుచున్నవనియు కొన్ని వర్గాలలో భావించబడుచున్నది. ఇంత సంకుచితమైన పద్ధతిలో అవినీతి నిర్మూలన జరుగలేదు. నిజానికి అవినీతి నిర్మూలన పేరుతో జరుగుచున్న కార్యక్రమాలలో గూడ అవినీతి జొరబడుచున్నదే మోనను అనుమానము కలుగుచున్నది. ఇది మన ప్రజాస్వామ్యానికి, ప్రజా జీవితానికి ప్రమాదకరమైన పరిణామము.

—

కార్మికుల ప్రభుత్వ భీమా పథకం

అగస్టునెల సమీక్ష

హైదరాబాద్, అక్టో 16

జూలైనెలలో కార్మికులకంగా అశక్తులయినవారికి ఇచ్చే సహాయము క్రింద 884 మందికి మొత్తం రూ- 18,268 = 29 పైసలను చెల్లించగా యీనెలలో 687 మందికి రూ. 18896-08 పై. చెల్లించడంజరిగింది.

శాశ్వతంగా అశక్తులయిన వారికి యిచ్చే సహాయము క్రింద గతనెలలో 108 మందికి రూ. 8499.95 పై. ఇచ్చగా, యీనెలలో 91 మందికి రూ- 4637-17 పైసలు చెల్లించడం జరిగింది.

భీమాచేసుకున్న రోగగ్రస్తుల మీద ఆధారపడిన 78 మందికి గతనెలలో రూ- 9155-15 పైసలు చెల్లించగా యీనెలలో 78 మందికి మొత్తము రూ- 2,299-98 పైసలు చెల్లించడం జరిగింది- యీ నెలలో ప్రమాదాలు 420. గతనెలలో ప్రమాదాలు 427.

ఈనెలలో వైద్యసహాయంనిమిత్తం 1,74,668మంది కార్మికులు ప్రభుత్వ భీమా వైద్యశాలలకు వచ్చారు. గతనెలలో యీ సంఖ్య 1,89,004వుంది. గతనెలలో 95,901 ఇంజక్షన్‌లు చేయబడింది.

గతనెలలో 38 ఎక్స్‌రేలు తీయగా యీనెలలో 99 ఎక్సరేలు తీశారు- ఈనెలలో 129 మంది ఇన్‌పేషంట్లుగా వైద్యశాలల్లో చేర్చుకోబడ్డారు. ఈ సంఖ్య గతనెలలో 119 ఉంది.



నిన్న బొల్లారములో జరిగిన అపూర్వోత్సవములో భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ విశిష్టమైన, "కలర్స్"ను ఇ. యమ్. ఇ. కి ప్రదానము కావిస్తున్నప్పటి దృశ్యము. [ఎడమవైపు] సైనిక విన్యాసాన్ని రాష్ట్రపతి తిలకిస్తున్నప్పటి దృశ్యము.

మన హెలికాప్టర్ విమానాలు

చైనా అకారణముగా భారతదేశముపై పెద్దపెట్టున దురాక్రమణ జరిపిన సందర్భంలో అగ్రిగామి ప్రాంతాలలో మన హెలికాప్టరు విమానాల ద్వారా జరిగిన కృషి జగద్విదితం. ఆ సమయంలో భారత విమానదళము శాటూకు హెలికాప్టరు విమానాలు నిర్వహించిన పాత్ర అపూర్వమైనది- అగ్రిగామి ప్రాంతాలలో అనేకమంది ప్రాణాలు కాపాడడానికి ఈ విమానాలే కారణభూతమయ్యాయి. అతి ఎత్తయిన పర్వత ప్రాంతాలలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రయాణం సాగించి రకరకాల సరుకులను రవాణా చెయ్యడానికి ఈ హెలికాప్టరు విమానాలు ఎంతగానో ఉపయోగపడినాయి.

తక్కువ ఎత్తులో మైదాన ప్రదేశాలపై హెలికాప్టరు విమానాలునడపడం సులభమే. అతిఎత్తయినపర్వతప్రాంతములపైగా ప్రతికూలవాతావరణంలో వీటిని నడిపే టప్పుడు యెన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నిర్వహణ సాధ్యమయ్యేందుకు హెలికాప్టరు విమాన చోదకులకు విశేషమయిన పూర్వానుభవం, గట్టి శిక్షణ కావాలి. వారు అనతికాలంలోనే అపూర్వ ధైర్య సాహసాలు, అమోఘమయిన నైపుణ్యము సంపాదించడానికి ప్రధానకారణము విధ్యుక్త ధర్మం పట్ల వారికిగల అచంచల విశ్వాసమే. ఇందువలననే అగ్రిగామి ప్రాంతాలలో హెలికాప్టరు విమాన సర్వీసు నిరాటంకముగా నిర్వహించబడుతోంది.

1954 లో భారతవైమానిక దళానికి కొద్దిసంఖ్యలో మాత్రమే హెలికాప్టరు విమానాలు ఉన్నాయి. అడవులు మొదలయిన ప్రాంతాలలోనూ, సముద్రంలోనూ ఆపదలో చిక్కుకున్న వారిని కాపాడేదుకూ, కమ్యూనికేషన్లకు సంబంధించిన చిన్నచిన్న పనులు చెయ్యడానికీ, మొదటిలో ఈ హెలికాప్టరు విమానాలు ఉద్దేశించబడినాయి. అప్పటికి ఈ దళంలో మూడు అమెరికన్ ఎస్-55 హెలికాప్టరువిమానాలు మాత్రమే ఉన్నాయి. హెలికాప్టరు విమాన చోదకులు కూడా ముగ్గురు మాత్రమే ఉండేవారు.

భారత వైమానికదళం ఓంపర్యాయముగా 1954 లో హెలికాప్టరు విమానాల విన్యాసాలను నిర్వహించింది. ఆనాడు ప్రేక్షకులంతా వీటినివింతగా చూశారు. వీటితో ప్రపంచంలో మనం సాధించలేనిది ఏమున్నది అనిపించింది ఆనాడు.

తక్కువ ఎత్తులో, మైదానప్రాంతాలలో ప్రయాణం చేసేప్పుడు కూడా ఈ విమానాలలో ఎక్కువ బరువుగల సరుకులు తీసుకొని వెళ్ళడానికి సాధ్యం కాదని తెలిసి వచ్చింది. వాతావరణం ప్రతికూలముగాఉంటే మరింతఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నిర్వహణ సాధ్యమయ్యేందుకు హెలికాప్టరు విమాన చోదకులకు విశేషమయిన పూర్వానుభవం, గట్టి శిక్షణ కావాలి. వారు అనతికాలంలోనే అపూర్వ ధైర్య సాహసాలు, అమోఘమయిన నైపుణ్యము సంపాదించడానికి ప్రధానకారణము విధ్యుక్త ధర్మం పట్ల వారికిగల అచంచల విశ్వాసమే. ఇందువలననే అగ్రిగామి ప్రాంతాలలో హెలికాప్టరు విమాన సర్వీసు నిరాటంకముగా నిర్వహించబడుతోంది.

1954 లో భారతవైమానిక దళానికి కొద్దిసంఖ్యలో మాత్రమే హెలికాప్టరు విమానాలు ఉన్నాయి. అడవులు మొదలయిన ప్రాంతాలలోనూ, సముద్రంలోనూ ఆపదలో చిక్కుకున్న వారిని కాపాడేదుకూ, కమ్యూనికేషన్లకు సంబంధించిన చిన్నచిన్న పనులు చెయ్యడానికీ, మొదటిలో ఈ హెలికాప్టరు విమానాలు ఉద్దేశించబడినాయి. అప్పటికి ఈ దళంలో మూడు అమెరికన్ ఎస్-55 హెలికాప్టరువిమానాలు మాత్రమే ఉన్నాయి. హెలికాప్టరు విమాన చోదకులు కూడా ముగ్గురు మాత్రమే ఉండేవారు.

భారత వైమానికదళం ఓంపర్యాయముగా 1954 లో హెలికాప్టరు విమానాల విన్యాసాలను నిర్వహించింది. ఆనాడు ప్రేక్షకులంతా వీటినివింతగా చూశారు. వీటితో ప్రపంచంలో మనం సాధించలేనిది ఏమున్నది అనిపించింది ఆనాడు.

తక్కువ ఎత్తులో, మైదానప్రాంతాలలో ప్రయాణం చేసేప్పుడు కూడా ఈ విమానాలలో ఎక్కువ బరువుగల సరుకులు తీసుకొని వెళ్ళడానికి సాధ్యం కాదని తెలిసి వచ్చింది. వాతావరణం ప్రతికూలముగాఉంటే మరింతఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నిర్వహణ సాధ్యమయ్యేందుకు హెలికాప్టరు విమాన చోదకులకు విశేషమయిన పూర్వానుభవం, గట్టి శిక్షణ కావాలి. వారు అనతికాలంలోనే అపూర్వ ధైర్య సాహసాలు, అమోఘమయిన నైపుణ్యము సంపాదించడానికి ప్రధానకారణము విధ్యుక్త ధర్మం పట్ల వారికిగల అచంచల విశ్వాసమే. ఇందువలననే అగ్రిగామి ప్రాంతాలలో హెలికాప్టరు విమాన సర్వీసు నిరాటంకముగా నిర్వహించబడుతోంది.

1957 లో మరికొన్ని విమానాలు తెప్పించాలని నిర్ణయించారు. పర్వత ప్రాంతాలపై ప్రయాణం నిమిత్తం చిన్నరకం హెలికాప్టర్లు కావాలనుకున్నారు. ఇందులో ఒక్కరుమాత్రమే ప్రయాణం చేయడానికి వీలవుతుంది. 1958 వ సంవత్సరం అంతా ఈ రకం విమానం తయారు చేయడానికి ఈ విమాన చోదకులకు శిక్షణ ఇవ్వడానికీ సరిపోయింది వారికి గట్టిశిక్షణ ఇవ్వడము జరిగింది. 1958 సంవత్సరాంతానికి ఈ విమానాలను నడపడానికిసంబంధించి అన్ని వివరాలు తెలిశాయి.

మంచి అనుభవం రావడంతో వారికి ఆత్మవిశ్వాసం పెరిగింది. శిక్షణానంతరము పర్వత ప్రాంతాలపై కూడా సునాయాసంగా ప్రయాణంచేసి రావడానికి వారం తా సన్నద్ధులయ్యారు, ఎత్తయిన ప్రాంతాలంటే సముద్రమట్టానికి అయిదునుంచి ఆరువేల అడుగులఎత్తు అనుకొనేవారు. అటువంటిది అటు తరువాత 14 వేల అడుగులఎత్తయిన హిమవత్పర్వత ప్రాంతాలలో కూడా హెలికాప్టరు విమానాలను వారు అలవోకగా నడపగలిగారు,

1959లో ఈదళానికి పనులుఎక్కువయినాయి. ఆసంవత్సరం ఆగస్టులో నైవారు లోంగ్‌జూ రంగములో సైన్యాలను సమీకరించడంతో మన హెలికాప్టరు విమానాలను నేపాళు తరలించడం జరిగింది.

ఇక అక్కడితో హెలికాప్టరు విమానదళ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం ప్రారంభమయింది. వీటిమూలముగా యెన్నడూ ఊహించని ఫలితాలను సాధించడం జరిగింది. మరే విధమయిన రవాణాసౌకర్యాలు లేని అపర్వత ప్రాంతాలలో ఈ హెలికాప్టరు విమానాలు యెంతో ఉపయుక్తం కాగలవని తెలిసివచ్చింది

1960 జనవరిలో ప్రయోగాత్మకంగా హెలికాప్టర్ విమానం ఒకటి లడఖు వెళ్ళి వచ్చింది. మంచుతో కప్పబడిపోయి ఉండే అత్యున్నత పర్వత ప్రాంతాలపైకి హెలికాప్టర్ విమానం వెళ్ళరావడం అదే మొదటిసారి. 15,000 అడుగుల ఎత్తున ఇండియా, చైనా సరిహద్దున ఉన్న గస్తీ కేంద్రానికి వెళ్ళి సురక్షితంగా తిరిగి రాగలగడం అప్పటికి ఒక ఘన విజయంగానే భావించబడింది.

ఆ తర్వాత అక్కడ గస్తీ కేంద్రాలలో జబ్బుపడి ప్రమాద స్థితిలో ఉన్న సైనికులను ఈ హెలికాప్టర్ విమానాల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు చేరవెయ్యడం జరిగింది. 1961 సంవత్సరాంతానికే మన హెలికాప్టర్ విమానాలు సుమారు 16,500 అడుగుల ఎత్తయిన హిమవత్పర్వత ప్రాంతాలలో ప్రయాణంచేసి వివిధ విధులను నిర్వహించాయి. అంత ఎత్తయిన ప్రాంతాలకు వెళ్ళడంగానీ, అక్కడి నుంచి బయలుదేరి రావడంగాని హెలికాప్టర్ విమానాల చరిత్రలోనే అపూర్వం.

ఇక అప్పటినుంచి ఇంకా అనేక హెలికాప్టరీ విమానదళాలను ఏర్పాటు చెయ్యడం జరుగుతూ వచ్చింది. ఈనాడు హెలికాప్టర్ విమాన చోదకుల సంఖ్య కూడా బాగా పెరిగింది వీరంతా ఉజ్జ్వలమైన పూర్వచరిత్రకలవారే కావడం నిజంగా చెప్పవలగిన విషయం.

నిరంతర అప్రమత్తతే స్వాతంత్ర్య పరిరక్షణ

ఇ. ఎం. ఇ. దళాల దినోత్సవములో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్ఘాటన

(గోలకొండ పత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 16

ప్రపంచములోని అన్ని దేశాలూ సిరాయుధీకరణను సమర్థవంతముగా అమలు పర్చే పర్యంతము, మన సైన్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకుఅనుగుణ్యముగా ఆధునికీకరించుకొని అప్రమత్తముగా ఉండవలసి ఉందనీ, లేనిచో మరో మారు ఆకస్మిక దాడిని ఎదుర్కోవలసి రావచ్చనీ రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ఇక్కడ పేర్కొనారు.

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ దళాలకు విశిష్టమైన "రెజిమెంటల్ కలర్స్" ప్రదానోత్సవ సందర్భములో నిన్న బొల్లారంలో ఏర్పాటు చేసిన విన్యాసాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్రపతి ప్రసంగించారు.

విశ్వాసపాత్రంగా, సమర్థవంతంగా ఆయుధ విసర్జన చేయడానికి అన్ని రాజ్యాలూ వివేకవంతం అయ్యేవరకూ స్వాతంత్ర్యానికి ఆయుధం అవసరమని అమెరికాకు చెందిన ప్రముఖజడ్జి ఒకరు వెలువరించిన అభిప్రాయాన్ని రాష్ట్రపతి పేర్కొంటూ, "ఆరోజు యింకా రాలేదు రేపో, లేదా యెల్లుండో వచ్చే సూచన లేదు" అంతవరకు మనం అప్రమత్తంగా ఉండాలి" అని హెచ్చరించారు.

దేశానికి సైన్యంయొక్క అవసరత గురించి ప్రజల మనస్సులలో అస్తవ్యస్తస్థితి నెలకొన్నదనీ, హింసాత్మక చర్యలని తగ్గించడానికి మాత్రమే ప్రయత్నం చేయగలగవచ్చని, ఆయన అన్నారు.

ఈ "కలర్స్" ప్రదానోత్సవానికి రాష్ట్ర గవర్నరు పట్టాభాను పిళ్ళె, శ్రీమతి పిళ్ళె, ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, యితర మంత్రులు, మిలిటరీ, పోలీసు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయినారు.

భారత సైనిక సిబ్బంది సేనాని జనరల్ చౌదరి, పరేడ్‌కమాండర్‌కర్నల్ మెహతా వెంటరాగా రాష్ట్రపతి విన్యాసాన్ని తిలకించారు.

ఈ దళాలు స్థాపించబడి నిన్న జరిగినకలర్స్ ప్రదానోత్సవంనాటికి 21 సంవత్సరాలైనది.

అమెరికాలో ఎన్నికల ప్రచారానికి జెట్ విమానాలు

వాషింగ్టన్, అక్టోబరు 16

అమెరికాలో ఒకప్పుడు ఎన్నికల ప్రచారానికి గుర్రాలమీద వెళ్ళేవారు. కాగా ఈనాడు జెట్ విమానాల మీద దేశము అంతా తిరిగి ప్రచారము చేసుకొంటున్నారు. ముఖ్యముగా ప్రెసిడెంటు ఎన్నికవంటి జాతీయ పదవులకు పోటీ చేసేవారికి ఈజెట్ విమానాలు కాగా ఉపయోగపడుతున్నాయి ఆరోజుల్లో శబ్ద విస్తరణ యంత్రాలు కూడా ఉండేవికావు. గొంతెత్తి ఓపినంత మిగ్గరగా ఉపన్యాసాలు చేసేవారు.

కాగా ఈనాడు విజ్ఞాన శాస్త్రపురోగతి ఫలితముగా టెలివిజన్, జెట్ విమానాలువచ్చి ఈపని ఎంతో సులువు చేశాయి.

అక్టోబరు మొదటి వారము నుంచి అమెరికాలో ఈసటి ఎన్నికల ప్రచారము రసకందాయములో పడింది. దేశ ప్రెసిడెంటు పదవికి పోటీ చేస్తున్న ప్రభావ రాజకీయ పక్షాల అభ్యర్థులిద్దరూ దేశము అంతా కలియజూశారు. వీరువిమానాలలో రైళ్లలో కార్లలో చేలాది మైళ్ళు పయనించి లక్షలాది ఓటర్లను కలుసుకొన్నారు

ఇంకా ఎంతోమంది తమ తమ గృహాలలోనే ఉండి టెలివిజన్ తెర మీద, రేడియోలోనూ డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీల అభ్యర్థులను చూచి వారు చెప్పేది విన్నారు.

1789లో జార్జి వాషింగ్‌టన్ అమెరికా తొలి ప్రెసిడెంటుగా ఎన్నికయినప్పుడు ఆఎన్నిక వార్తను ఆయనకు ఒక వార్తాహరుడు గుర్రం మీద వచ్చి చెప్పాడు. 1800 లో రాజకీయవాదులు అంతగా ప్రచారము చేసుకొనేవారు కాదు ఆరోజులలో "పదవి వ్యక్తిని వరిస్తుంది" అనే సిద్ధాంతము ఉండేది.

1896 నాటి వరకు ఓట్ల కోసము ప్రచారము చేసుకోవటము అంటే ఎమిటో దాదాపు తెలియదు. ఆ సంవత్సరము రిపబ్లికన్ విలియం మెకిన్లీ, డెమొక్రాట్ విలియం బ్రియన్ ప్రెసిడెంటు పదవికోసము ప్రచారము ప్రారంభించారు. శ్రీ బ్రియన్ దేశం అంతా తిరిగి 29 రాష్ట్రాలలో 600 ఉపన్యాసాలు చేశారు. కాగా మెకిన్లీ, స్వస్థలమగు కాంటన్ (ఒహైయో)లో మాత్రమే ప్రచారము చేసుకొన్నారు. ఆయన సలహాదార్లు రాష్ట్రముఅంతటి నుంచి ప్రత్యేక రైళ్ళలో ఉదయము నుంచి సాయంత్రముదాకా వేలాది ప్రజలను కాంటన్‌కు తీసుకువస్తూ ఉండే ఏర్పాట్లు చేశారు. ఆ వచ్చిన వారిని ఉద్దేశించి రిపబ్లికన్ అభ్యర్థి ఉపన్యాసాలు చేశాడు. చివరికి ఈరుసే ఎన్నికైనాడు.

1924 లో వారెన్ జి. హార్డింగ్ అనే మరొక రిపబ్లికన్ అభ్యర్థి మెకిన్లీ పద్ధతినే అనుసరించి ఎన్నికలలో గెలిచాడు. అప్పటినుంచి అభ్యర్థులు దేశం అంతటా పర్యటించి ఎన్నికల ప్రచారము చేసుకొనే ఆచారం వస్తున్నది.

ఆ తరువాత సంవత్సరాలలో రైలుగాళ్ళు, విద్యుచ్ఛక్తి, ఆవిరి ఇంజన్‌లు వచ్చి అమెరికాలో దూర పల్లెమ రాష్ట్రాలకు, తూర్పు రాష్ట్రాలకు మధ్య దూరము తగ్గిపోవటం ప్రారంభమైంది. ఈశతాబ్దము ప్రారంభము వాటికి ఎన్నికల ప్రచారములో రైళ్ళ వినియోగము పెరగటం మొదలైంది.

1908 ప్రాంతములో మూకీ కెమెరాలు వచ్చాయి. వీటివల్ల ఎన్నికల ప్రచారము సామాన్య ప్రజల దాకా దిగి వచ్చింది.

ఈనాడు ఎన్నికల ప్రచారము చేయటానికి అభ్యర్థులకు రాజనీతి శాస్త్రము, చరిత్ర, ఆర్థిక శాస్త్రము, విజ్ఞాన, అంతరిక్ష శాస్త్రాలలో చేయితిరిగిన నిపుణులతో కూడిన సిబ్బంది కావాలి. ఉపన్యాసాలు వ్రాసిపెట్టే వారు, లాయర్లు ప్రజలతో సంబంధాలు ఉన్నవారు వార్తల రవాణా విషయాల నిపుణులు ప్రచార నిపుణులు నిధిసేకరణ పద్ధతులు తెలిసినవారు కావాలి.

ఈనాడు మహిళల ఓట్ల కోసము శ్రద్ధగా ప్రచారము చేస్తారు. కాగా 19వ శతాబ్దములో అసలు స్త్రీలకు ఓటే లేదు. ఈనాడు ఓటర్లలో మహిళలదే పైచేయి. 40 రాష్ట్రాలలో జనాభాకూడా మహిళలే ఎక్కువ మంది ఉన్నారు. కనుక పనిపాటకు ఉగ్రుపెట్టే చేయి ఎన్నికలలో కూడా ఫలితాన్ని నిర్ణయించ గలదన్న సంగతిని ఎన్నికల అభ్యర్థులు ఈనాడు మరచిపోలేరు.

ప్రచార సాధనాలలోను, ఎత్తుగడలలోను వచ్చిన పరిణామ యుతమైన మార్పును 1960 ఎన్నికలను బట్టి స్పష్టముగా గ్రహించవచ్చు.

ఆ ఎన్నికలో రిచర్డునిక్సన్ 65,000 మైళ్ళు పయనించి మొత్తము 50 రాష్ట్రాలలోనూ ప్రచార ఉపన్యాసాలు చేశారు. పత్రికలు, రేడియోలు టెలివిజన్‌లు ఆయన ఉపన్యాసాలను నివేదించాయి. కాగా జాన్ కెనెడి 48 రాష్ట్రాలలో 44,000 మైళ్ళు పయనించి ఆఎన్నికలో నెగ్గి వైట్‌హౌస్‌కి వచ్చారు.

క్రుశ్చెవ్ రాజీనామా ప్రపంచ దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి)

రులు పలువురు వారివారి పదవులనుండి వైదొలిగింప బడ్డారని కూడా తెలుస్తున్నది. ఈ వార్తలు ఇంకా ధ్రువీకరింపబడలేదు.

ప్రభుత్వపత్రికఅయినఇజ్వెస్తియా ప్రధాన సంపాదకుడూ, క్రుశ్చెవ్ అల్లుడూ అయినట్టి అలెక్సీ అడ్‌జుబీ తనఉద్యోగాన్ని కోల్పోయినట్టు ఒకవార్త తెలుస్తున్నది. తన ప్రత్యేక ప్రతినిధిగా అడ్‌జుబీని క్రుశ్చెవ్ లోగడ పెక్కుమార్లు విదేశాలకు పంపించారు.

సుప్రీం సోవియటు అధ్యక్ష వర్గం ప్రెసిడెంటు అనస్టాస్ మికోయాన్ అధ్యక్షతన సమావేశమై నూతన ప్రధాన మంత్రి నియామకాన్ని చర్చించింది- అధికార బాధ్యతలనుండి తొలగించవలసినదిగా క్రుశ్చెవ్ కావించిన విజ్ఞప్తిని అధ్యక్షవర్గం ఆమోదించి, శ్రీ కొసిగిన్‌ను నూతన ప్రధాన మంత్రిగా నియమించినది.

దిగ్భ్రాంతి

గత పదకొండు సంవత్సరాలుగా సోవియటు రష్యా రాజకీయరంగానికి ఏకచ్ఛత్రాధి పత్యం వహించిన క్రుశ్చెవ్ రాజీనామా రష్యన్‌లనే కాకుండా యావత్ప్రపంచాన్ని, దేశాధినేతలను, రాజకీయ పరిశీలకులను దిగ్భ్రాంతి పరిచినది.

సోవియట్ రష్యా అధికారవర్గంలో వచ్చిన ఈ మార్పు ఆకస్మిక నిర్ణయమని పశ్చిమ దేశాల పరిశీలకులు తెలిపారు.

క్రుశ్చెవ్ కావించిన సేవలను టాస్ వార్తా సంస్థలు ప్రస్తుతించకపోవడం గమనార్హమైన విషయంగా భావించబడుతున్నది.

మార్పులకు కారణం

విదేశాంగ విధానం పట్లగల విభేదాలే నాయకత్వంలో వచ్చిన మార్పులకు కారణభూ

నేటి రాత్రి
దేవర్ ఫిల్మ్స్:

ఇంటి దొంగ
(తెలుగు)

తా॥ సావిత్రి, ఎమ్. వి. రాజమ్మ, ఎమ్. జి. ఆర్., ఎం. ఆర్. రాధ, ఎమ్. ఎన్. నంబియార్.

కమల్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-00, 6-15, 9-30
మరియు
వరంగల్ - కొత్త గూడెం - ఖమ్మంమెట్ - కరీంనగర్ - రాయ్‌చూర్ - సూర్యాపేట్
వి. ఎస్. అండ్ కం. రిలీజ్

మధుర మధుర సంగీతంగల మహా జ్వల చిత్రం

దాగుడుమూతలు

బసంత్
2-30, 6-15, 9-30

నేడే 100 వ రోజు!

రీగల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6 00, 9-15



డాక్టర్ చక్రవర్తి

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రతి ఆటకు థియేటర్లు కిక్కిరిసి పోవుచున్నవి.
కామాన్ ఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు:

ఆంధీ ఔర్ తూఫాన్

తా:- దారాసింగ్, ముమ్తాజ్, కామాన్, జీవన్, రత్నమాల, అమర్, భగ్‌వాన్, హనీఫ్ కాని.
నిర్మాత:
ఎ. ఎల్. సేథీ, మహమ్మదు అఫజల్ కామాన్
దర్శకుడు: మహమ్మద్ హుసేన్
సంగీతం: రాబిన్ బెనర్జీ
ప్యాలెస్ (హైదరాబాద్) మినర్వా (సికింద్రాబాద్)
నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
మరియు మోహన్ - బారంగాబాద్ విజయటాకీస్ - హన్మకొండ
సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల

25వ సంయుక్త వారం!
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:

అగ్గిపిడుగు [తెలుగు]

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య.
తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజనాల, నాగయ్య, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, రాజశ్రీ, జయంతి.
విజయలక్ష్మి - అమీర్‌పేట్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
3వ వారం!
మరియు దిల్‌ఖుష్ బోధన్, ఖాసర్ నల్లగొండ, హన్‌మాన్ రాయ్‌చూర్
—పూర్ణా రిలీజ్.

కృష్ణా, గోదావరి జిల్లాలలో వరిచేలు

కాండముదొలుచు పురుగును అరికట్టేవిధానం

న్యూఢిల్లీ, అక్టో 16

ఆంధ్రప్రదేశ్‌లో, కృష్ణా, గోదావరి జిల్లాలలో వరి విస్తారముగా వండుతూంది. అయితే, కాండము దొలిచే పురుగువలన రైతులు విశేషమైనష్టానికి గురియౌతూన్నారు. దీనిని అరికట్టడం రైతులకు ఒక ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రమాదకరమైన ఈ పురుగువలన యెక్కువగా పంటను, గడ్డిని ఇచ్చే ఎమ్. టి. యు - 19 వంటి రకాలను రైతులు పండించలేక పోతూనారు. అందుచేత తక్కువ వ్యవధిలో పండే వరి రకాలనే రైతులు పండించవలసి వస్తూంది.

ఈ కాండము దొలిచే పురుగును అరికట్టడానికి ఆకుమడి దశనుంచీ ప్రతివారోజులకీ ఎం|డెక్సు £0 ఇసి, ఫోలిడాల్ ఇ 605, మెటాసిస్టాక్స్ అనేమందులను కాము వాడామనీ, అయినావీటివలన ప్రయోజనం యేమీ కలుగలేదనీ, శ్రీ ఎన్. వెంకటేశ్వరరావుగారి వంటి ప్రగతిశీలురైన రైతులు ఈ పరిశోధనలో సహకరించినట్లయితే ఒక పరిష్కార మార్గాన్ని కనిపెట్టడం కష్టంకాదు. రాత్రోయే పొరువా పంటకి యీ క్రింది పద్ధతులను అవలంబించి, దాని ఫలితాలను మాకురాయండి. ముఖ్యంగామీరు వండించే వరి పూచే తారీఖును జాగ్రత్తగా గమనించాలి. ఒకవేళ ఈవివరాలను సేకరించడం మీకు సాధ్యపడకపోతే, మీకు సమీపములో వుండే జిల్లా వ్యవసాయ అధికారి వద్దనుండి ఈ సమాచారాన్ని తెలుసుకొనవచ్చును, ఈ తేదీకి సరిగా 16 రోజులకు ముందు ఒకఔన్సు ఎండ్రిన్, 20 శాతం ఇసి నీ, 8 గ్యాలన్‌ల నీటిలో 3/4 ఔన్సు "టెనాక్"నీ కలిపి వరిచేను పైన బాగా చల్లాలి. చేనుపూతపట్టడానికి సరిగా 5 రోజులకు ముందు పైవిధముగానే ఇంకొక పర్యాయము చల్లాలి. వరివెన్నులు పైకి వచ్చిన తరువాత పైవిధముగా మందుచల్లిన చేనులో ఉండే తెల్లని వెన్నుల శాతము మందుచల్లని చేనులో ఉండే తెల్లని వెన్నుల శాతము పోల్చి చూడాలి. మీ చేనులో పూర్తిగా ఈ మందును చల్లినట్లయితే ఈ రకము వద్ద ఉండే మందుచల్లని ఇంకొకరి పొలంలోఉండే తెల్లని వెన్నుల శాతాన్ని లెక్కకట్టవచ్చు.

20 శాతం ఇసి. ఎం|డిన్‌ని నమ్మకమయిన క్రాందుకు దేనివయినా ఉపయోగించవచ్చును. వ్యవసాయ రసాయనిక పదార్థాలను సరఫరాచేసేవారి వద్ద అయినా మెనాకు లభిస్తుంది.

4వ సంయుక్త వారం!
ఆర్. ఎం. ఆర్టు ప్రొడక్షన్స్:

ఆయా తూఫాన్
(పార్టిలి తస్టుమన్ కలర్)

తా: దారాసింగ్, హెలెన్, అన్వర్, ఇందిర, మారుతి జీవనకళ.
దర్శకత్వం: మహమ్మద్ హుసేన్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
అశోక్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30.
—జగత్ పిక్చర్స్ రిలీజ్

అణ్వస్త్రాల వ్యాప్తి నిషేధానికి అంతర్జాతీయ ఒప్పందం

న్యూయార్కు, అక్టోబరు 16

అణ్వాయుధాలను కల్గిలేనట్టి దేశాలకు అట్టి అణ్వస్త్రాలవ్యాప్తిని నిషేధించడానికి అంతర్జాతీయ ఒప్పందం కుదుర్చుకోవాలని ఇండియా విజ్ఞప్తి చేసినది. రామన్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమావేశం ఈ విషయాన్ని చర్చించాలని ఇండియా తెలియజేసింది.

అసెంబ్లీ ఎజెండాలో "అణ్వాయుధాలవ్యాప్తి నిరోధం" అను అంశాన్ని చేర్చాలని కోరినది.

పాక్షిక నిషేధం ఒడంబడిక తర్వాత ఈ ఒప్పందం గైకొనడం సహేతుక చర్య కాగలదని ఇండియా తెలియజేసినది.

జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌కు రాష్ట్ర జట్టు

హైదరాబాదు, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు చెందిన అల్బెఖార్ గౌహతి, అస్సాములో అక్టోబరు 24 వ తేదీన ప్రారంభము కానున్న ఇరువది యొకటవ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనగల రాష్ట్ర జట్టుకు నాయకుడుగా నుండగలడు.

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషనుఅధ్యక్షుడు శివకుమార్ లాల్ రాష్ట్రజట్టులో నుండగల క్రీడాకారుల పేర్లు వెల్లడించారు. వీరు: జుల్ఫికార్ -క్యాప్టెన్-; యూసుఫ్ ఖాన్ -వైస్ క్యాప్టెన్-; సలీము; అవద్; కిషన్ రాజ్; నయీమ్; కలీమ్; అజమ్ -జూనియర్-; సాలీ -జూనియర్-; అఫ్‌జల్; హబీబ్ అలీ; మహమ్మద్ యూసుఫ్; ఎడ్వర్డు; షఫీఖు; మహమ్మద్ హబీబ్; జేమ్సు.

స్టాండ్ బైలు ఎలియాస్; అమృత సింగు; అజీముల్లా; చక్రధర్; సెబాస్టియన్; శాంతారాజ్.

రేడియో, సమాచార శాఖ పరిశీలక సంఘం

అధ్యక్షులుగా శ్రీ అశోక్ కె. చందా నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 16

రేడియో, సమాచార మంత్రిత్వ శాఖ శాఖలకు వివిధ విభాగాల నిర్వహణ విషయమై పరిశీలన జరిపే నిమిత్తము పర్యాలోచక సంఘానికి మాజీ ఇండియా కంట్రోలర్, అడిటర్ జనరల్ అయిన శ్రీ అశోక్ కె. చందా అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఇతర సభ్యుల పేర్ల జాబితా కూడా తయారవుతున్నది.

ఈ సంఘం ఈ క్రింది విషయాలపై పరిశీలన జరుపుతుంది.

సామూహిక ప్రచార సాధనాల నిర్వహణ విషయంలో ప్రభుత్వము వహించవలసిన బాధ్యత దృష్ట్యా రేడియో సమాచారశాఖ నిర్వహించవలసిన పాత్ర ఏమిటో నిర్వచించి నిర్ణయం చెయ్యడం. ఈ మంత్రిత్వశాఖ శాఖలకు వివిధ విభాగాల కార్యక్రమాలు, నిర్వహణ మొదలైన అంశాలపై సమీక్ష జరపడం.

సామూహిక ప్రచార సాధనాల విషయంలో ఇతర ప్రభుత్వ సంస్థలు చేస్తున్న కృషిని సమీక్షించడం. ఈ వివిధ భాగాలు సాధింపవలసిన లక్ష్యాలను నిర్ణయించి అవసరమైనమార్పులు సూచించడం- సామూహిక ప్రచార సాధనాల విషయంలో ప్రభుత్వకార్యకలాపాల ద్వారా జరుగుతున్నకృషిని సమన్వయపరచడం ఎంతవరకు వాంఛనీయమో, సాధ్యమో పరిశీలించి ఏవిధముగా ఈ సమన్వయం సాధించాలో సూచించడం- సామూహిక ప్రచారానికి సంబంధించి ఆచరణసాధ్యమైన నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించడం-

అంధత్వం నివారణ కృషికి కాడ్‌లివర్ ఆయిల్

ఇండియాకు బ్రిటిష్ సంస్థ విరాళం

లండన్, అక్టో 17

ఇండియా, తాయిలెండ్ లలో కొన్నిరకాల అంధత్వం నివారణకు కృషిచేస్తున్న "సంచార నేత్రచికిత్సాలయానికి" 200 కిలోల కాడ్‌లివర్ ఆయిల్‌ను విరాళముగా బ్రిటిష్ సంస్థ ఒకటి యిచ్చినది.

ఇప్పటికే నౌకలలో యీ కాడ్‌లివర్ ఆయిల్ బయలుదేరినది. ఇండియా, తాయిలెండ్ లకు.

"సంచార నేత్ర చికిత్సాలయం" అంతర్జాతీయ సేవాసంఘము 1962 లో ఏర్పడినది- ఆగ్నేసియా అంతటా యీరకం వ్యాధికి వైద్యమూ, శస్త్రచికిత్స చేస్తున్నది.

మద్రాస్, బొంబాయి, బీహారులలో యీ సంఘం ఆధ్వర్యాన కొత్త కార్యక్రమాలు త్వరలో ప్రారంభం కానున్నవి.

ఈ రెండు దేశాలలోనూ కొన్ని వేలమందికి ఉపయోగపడినవి- ఈ సంఘము చికిత్సలు, బ్రిటన్, ఇండియా లతోసహా చాలాదేశాలనేత్రవైద్యులు ఈచికిత్సాలయం తరపున ఉచితంగా పనిచేసేవారు.

రేణికటి వ్యాధి నిరోధానికి కాడ్‌లివర్ ఆయిల్‌ను చాలా సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు.

రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణం తగ్గుదల

హైదరాబాద్, అక్టో 16

1964-65 వ సంవత్సరంలో చెరకు 1,71,8000 ఎకరాల విస్తీర్ణములో వండించినట్లు అంచనా. గతసంవత్సరం ఇదే కాలంలో 1,62,800 ఎకరాలలో ఈపంట వేయడం జరిగింది. గడచిన అయిదు సంవత్సరాలకు లెక్కగట్టిన సగటు విస్తీర్ణం 1,16,500 ఎకరాలు. అంటే ఈ ఏడాది చెరకువేసిన విస్తీర్ణం నిరుటి అంచనా విస్తీర్ణంకంటే 6 శాతం గత అయిదేళ్ల సగటు విస్తీర్ణం కంటే 47 శాతం ఎక్కువ.

ఈ సంవత్సరం చెరకు పంటను కర్నూలు, మహబూబ్‌నగరంజిల్లాలలో నిరుకు వేసినంత విస్తీర్ణంలోనే వేయగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, కడప, చిత్తూరు, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్ జిల్లాలలో నిరుటికంటే ఎక్కువ విస్తీర్ణంలోనూ, అనంతపురం జిల్లాలో మాత్రం తక్కువ విస్తీర్ణంలోనూ చేశారు, మిగతాజిల్లాలలో చెరకు చాలాకొద్దిగా పండిస్తారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, చిత్తూరు, నిజామాబాదు జిల్లాలలో చెరకు ముఖ్యపంట, రాష్ట్రం మొత్తం మీద ఈపైరు క్రిందవున్న విస్తీర్ణంలో సుమారు 92 శాతం విస్తీర్ణం ఈజిల్లాలలో వుంది. దాదాపు అన్నిజిల్లాలలోనూ ఎదిగిన పైరుపరిస్థితి సాధారణంగా సంతృప్తికరంగా వున్నటు తెలుస్తున్నది.

ఎస్. టి. రామారావుచే రు. 20 లక్షల ధర్మకర్తృత్వనిధి ఏర్పాటు

హైదరాబాదు, అక్టో 16

ధర్మకర్తృత్వ పరిషోజనాల కోసం ప్రముఖ సినీనటుడు శ్రీ నందమూరి తారక రామారావు 20 లక్షల రూపాయలట్రస్టును ఏర్పాటుచేశారు- ఈ ధర్మకర్తల్లో కార్డులో ఉండే సభ్యుల పేర్లు ఇంకా ప్రకటితం కాలేదు.

తన స్వార్జితంలో నుంచి ధర్మకర్తృత్వ నిధిని యావద్దేశములోనూ యేర్పాటు చేసిన తొలినటుడు శ్రీ ఎన్- టి- రామారావు-

అక్టోబరు 25 నాడు విజయవాడలో జరగడానికి నిర్ణయించబడిన అభినందనోత్సవములో ధర్మకార్యాల నిమిత్తమయి పదిశాతం ఆదాయాన్ని కేటాయించాలన్న నిర్ణయాన్ని ప్రకటించవలసి వుండినది- ఆ ప్రాంతములో ఇటీవలన సంభవించిన వరదల కారణముగా ఆ ఉత్సవాన్ని ఆయన రద్దుచేయించారు- వరద బాధితుల సహాయార్థము ఆయన పదివేలరూపాయలు విరాళమిచ్చిన విషయం మా పాఠకులకు విదితమే-

ఏదేని మానవతా ప్రయోజనానికి ఉపయోగించు కోవలసినదిగా అంతకు పూర్వం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి లక్ష రూపాయలు విరాళ మిచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని విజయవాడపౌరులు శ్రీ ఎన్- టి- రామారావును సన్మానించేందుకు ఈ అభినందనోత్సవము యేర్పాటు చేయబడినది-

అవినీతి చట్టం క్రింద ప్రభుత్వ అధికారులకు శిక్షలు

హైదరాబాద్, అక్టో 16

1964 జూన్ 30వ తేదీతో అంతమయ్యే త్రైమాసిక కాలములో ఈ దిగువ ప్రభుత్వాధికారులు అవినీతి చట్టము క్రింద శిక్షింపబడ్డారు:

గెజిటెడ్; ఒక అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీరు ఉద్యోగమునుండి తొలగింపబడ్డారు. పారిశ్రామిక శిక్షణసంస్థ ప్రిన్సిపాలు ఒకరు ఉద్యోగము నుండి బర్తరఫ్ చేయబడ్డారు. ఒక తహసీల్దారును, డిప్యూటీ తహసీల్దారును శాఖరీత్యా ఎల్. డి. సి. గా మార్చడము జరిగింది.

లంచాలు: ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును ఒక శానిటరీ ఇన్‌స్పెక్టరును ఒక అసిస్టెంటు లేబర్ ఇన్‌స్పెక్టరును లంచాలు పుచ్చుకుంటుండగా అవినీతి నిరోధక శాఖవారు పట్టుకున్నారు.

వీరందరినీ కేసు కొనసాగేవరకూ శాఖాపరముగా సస్పెండు చేశారు.

పట్టణ ప్రాంతాలలో గుర్తింపు కార్డులు

తెంగుటూరు, అక్టో 16

సహకార సంఘాలు, మరియు చౌకధరల దుకాణాల నుండి ఆహారధాన్యాలు కొనుగోలు చేయడానికిగాను పట్టణ ప్రాంతాల్లో గుర్తింపు కార్డులు జారీచేసే పద్ధతిని అమలుపరచడానికి సంకల్పించబడినదని కేంద్రాహార మంత్రి శ్రీ సి- సుబ్రహ్మణ్యం యిక్కడ విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

రాష్ట్ర చతుర్థప్రణాళికలో విద్యాశాఖకు మొత్తం రూ. 70 కోట్లు కేటాయింపు

—డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

వరంగల్లు, అక్టో 16

రాష్ట్రచతుర్థ ప్రణాళికలో విద్యాశాఖకు కేటాయించడానికి సంకల్పించబడిన మొత్తం సొమ్ము 70 కోట్ల రూపాయలని ఆర్థిక మంత్రి డాక్టర్ యమ్. చెన్నారెడ్డి ఇక్కడ చెప్పారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కళాశాలయొక్క విద్యార్థి- ఉపాధ్యాయుడు సంఘానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలు చతుర్థ ప్రణాళికాలంలో పరిష్కరింపబడుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు సోవియట్ యూనియన్ తూర్పు యూరోప్ దేశాలు మహత్తరార్థికాభివృద్ధిని సాధిస్తున్నాయనీ, ఆ దేశాల నుండి ఇండియా స్ఫూర్తిపొందాలనీ, డాక్టర్ రెడ్డి అన్నారు. శ్రీ హయగ్రీవాచారి కూడా ఈ సందర్భంలో మాట్లాడారు.

వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టో 16

వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతి అమెరికాకు చెందిన ప్రొఫెసర్ కొనరాడ్ బ్లాక్‌కు, పశ్చిమ జర్మనీకి చెందిన ప్రొఫెసర్ ఫియోడర్ యొనన్‌కు లభించినది.

లాలా లజపత్ రాయ్ శతతమ జయంత్యుత్సవం నిర్వహణకు ఏర్పాట్లు

హైదరాబాదు, అక్టో 16

స్వర్గీయ లాలా లజపత్ రాయ్ శతతమ జయంత్యుత్సవాలను నిర్వహించడానికయి కావలసిన ఏర్పాట్లుకావించడానికి అంటనగరాలకు చెందిన ఉపసంఘం మేయరు ఎమ్- ఆర్- శ్యామ్ రావు అధ్యక్షతన సమావేశమైనది- శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, టి- హయగ్రీవాచారి, టి- అంజయ్య, బనారసిలాల్ గుప్తా, డా॥ జి- యస్- మేల్కోటే ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయినారు. హైదరాబాదులో ఈ శతతమ జయంత్యుత్సవాలు 1965 జనవరి 28న ప్రారంభమవుతాయి-

శ్రీయుతులు ఎర్రం సత్యనారాయణ బనారసిలాల్ గుప్తా, కె- పీతయ్య గుప్తా, యమ్- యమ్- హాషిమ్, టి- అంజయ్య, హయగ్రీవాచారి, తదితరులతో ఒక అడ్‌హాక్ కమిటీ యేర్పాటుకు ఈ సమావేశం నిర్ణయించినది.

నగరములో ప్రధాన స్థలాలలో ఏదో ఒకచోట లజపతిరాయ్ విగ్రహాన్ని స్థాపించాలనీ, ఒకవీధికి ఆయన పేరుపెట్టాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను కోరడానికి ఈ ఉపసంఘము నిర్ణయించినది.

లాలా లజపతిరాయ్ పేరులో ఒక గ్రంథాలయాన్ని నిర్మించేందుకుగాను ఒక సంవత్సరపు లైబ్రరీ సెస్సును కేటాయించ వలసినదిగా స్టేటులైబ్రరీ అధికారవర్గాలను కోరవలసినదిగా మున్సిపల్ కమీషనరు శ్రీ అజిత్‌సింగ్ కూడా సూచించారు- ఈ విషయలో లైబ్రరీ అధారిటీ అధ్యక్షునితో సంప్రదించ వలసినదిగా ప్రాంతీయ కమిటీ అధ్యక్షునికి ఈ ఉపసంఘము విజ్ఞప్తిచేసింది.

బీగిల్ బి.206 విమానం

నవంబరు 4న ఢిల్లీకి రాక

లండన్, అక్టో 16

బ్రిటన్‌లో తయారైన కొత్త తేలిక విమానం బీగిల్ బి. 206 నవంబరు 4న ఢిల్లీకివస్తుంది. రెండురోజులు ప్రదర్శన ఆకాశయానాలు జరుపుతుంది. బొంబాయిలో నవంబరు 7న, మద్రాస్‌లో నవంబరు 10న, కలకత్తాలో నవంబరు 11, 12 తేదీలలో ఈ విమానం ఆకాశయాన ప్రదర్శనలు జరుపుతుంది.

హైదరాబాద్-ఎ

ఆదివారం అక్టోబరు 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: భద్రాద్రిరామ సుప్రభాతం, బాల మురళీకృష్ణ, లక్ష్మి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తిపాటలు), 7-30 అమరవాణి, 7-45 సుబద్ధ సంగీత: ఎస్. బి, దేశపాండే, 8-00 ఆం-వా, 8-15 లలిత సంగీత: వి పరళ, 8-30 మరాటీ ప్రేక్షకులకు, 9-00 వాతావరణ సూచన, బచ్చోంకేలియే, 9-30 కన్నడ 10-00 సర్దం, 11-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 తరుణ భారతి (విజయవాడ నుండి కిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 నగరవాణి, 8-00 "పెకింగ్" పై పి. వి. రాజగోపాల్ ప్రసంగం. 8-10 విరామ సంగీతం, 8-15 చిత్రసీమ, 8-45 ప్రసంగము (ఉర్దూ), 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 భ్యాయం హుస్పేన్: సారంగి, 9-45 సవరన్ ఉర్దూలో కార్యక్రమము, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

9 42 మీ (8855 కిలోసై)

హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02 మీ [6120 కిలోసై]

8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 మంచాల జగన్నాథరావు: వీణ, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

[హైదరాబాద్ మాత్రమే]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 కడలం, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 8-00 హైదరాబాదు ఎ వలె, 8-45 కె ఆర్. గణపతి: వేణువు. 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 చెప్పుకోదగ్గ వార్తలు, 9-30 సంగీతామృతం: ఎమ్ ఎల్. వసంతకుమారి, 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై

వివిధ భారతి [కిలే]

కడప

265.5 మీ (1130 కిలోసై

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

హైదరాబాదు-సి

[245.9 మీ (1220 కిలో

వివిధ భారతి (కిలే)

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: భద్రాద్రిరామ సుప్రభాతం, బాల మురళీకృష్ణ, లక్ష్మి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి కిలే) 7-45 సుబద్ధ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 ప్రాంజలి, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 తె. అంబుజవల్లి: వీణ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

8-00 తరుణభారతి, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము (హైదరాబాదు నుండి కిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 కవ్విస్తున్న మనకళ్లు పులు, 8-00 డి. పకుపతి, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 చెప్పుకోదగ్గ వార్తలు, 9-25 విరామ సంగీతము, 9-30 వాద్యపరిచయం, 9-45 లలిత సంగీతం: మోతే వేదకుమారి, 10-00 తె. అంబుజవల్లి: వీణ, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

10వ సంయుక్త వారం

ఉత్తేజకరమైన శృంగారాన్ని చిత్రించిన ఉజ్జ్వల వినోద చిత్రం.



ప్రభాత్
హైదరాబాద్
అంజలి
సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30

నేటిరాత్రి నేటిరాత్రి

శ్రీ గౌరీ మాహాత్మ్యం
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, శాంతారావు, శ్రీరంజని (జూ), సూర్యకాంతం, సి. ఎస్. ఆర్; రేలంగి, సీత, కుచలకుమారి.
రాజేశ్వర్ - సికింద్రాబాదు
నేడు, రేపు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30
ఉదయశ్రీ రిలీజ్.

5వ వారం!
యం. కె. ఎన్. ప్రొడక్షన్స్:

కలియుగ భీముడు (తెలుగు)

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్. సంగీతం: పామర్తి
సెలెక్టు - బొలారమ్
ఆటలు: 2-45, 6-15, 9-30
4వ వారం
లక్ష్మి-వరంగల్ రామా-కొత్తగూడెం
—పూర్ణా రిలీజ్

ఉప్పు, సాగర రసాయనికాలపై పరిశోధనలు

న్యూఢిల్లీ, అక్టో 16

వంటకాల తయారీలో ఉప్పుకు ఎంత ప్రాముఖ్యం వుందో పాకశాస్త్రములో ప్రవేశమున్న ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. కూరగాయలూ, పచ్చళ్ళలోనూ, చారు, సాంబార్‌లలోనూ ఉప్పు తగు పాళ్ళలో పడితేనే తప్ప, ముద్దనోట్లోకి దిగదు. ఉప్పు ఒక రవ్వ ఎక్కువైనా, లేదా తక్కువైనా, వంటకాల రుచి చెడిపోతుంది.

అనాదిగా సముద్రజలాల నుంచే ఉప్పు తయారు అవుతోంది. సముద్రజలాల నుంచి ఉప్పును హెచ్చుగా రాబట్టడానికేమి, మేలిరకం ఉప్పు దిగుబడినీ పెంచడానికేమి గుజరాత్‌లో భావనగర్‌లోని ఉప్పు, సాగర రసాయనికాల కేంద్ర పరిశోధనా సంస్థ గత దశబ్దంగా శాస్త్ర పరిశోధనలు సాగిస్తోంది. అంతేకాదు, సముద్రపు ఉప్పు నీటిని శాగేందుకు పనికి వచ్చే మంచి నీరుగా మార్చేందుకూ, సముద్ర జలాలను సేద్యానికి వినియోగించేందుకూ గల అవకాశాలను గురించి కూడా యీ సంస్థ శాస్త్ర పరిశోధనలు సాగిస్తోంది సముద్రపునీరు మంచి రాసాయనికాలనుత్పత్తి చేసేందుకు సంబంధించిన పరిశోధనలను కూడా సాగిస్తోంది.

సర్దియా శ్రీ జవహర్ లాల్ నెహ్రూ 1964లో ఈసంస్థకు ప్రారంభోత్సవము జరిపారు ఈసంస్థ ఉప్పు తయారీకి సంబంధించి ప్రాతిపదిక పరిశోధనలు సాగించడమే గాకుండా, ఉప్పు ఉత్పత్తి పద్ధతులను మెరుగు పరిచి సరుకు నాణ్యాన్ని పెంపొందించడములో పారిశ్రామిక సంస్థలకు సాంకేతిక సలహా సహాయాలందజేస్తోంది.

ఉప్పు మళ్ళలో ఉప్పు వలకు లేర్పడగా మిగిలిన పదార్థము నుంచి రాసాయనికాలను ఉత్పత్తి చేయడము పారిశ్రామికోత్పత్తుల తయారీలో వాటిని వినియోగించడము - ఇందుకు సంబంధించిన పరిశోధనలుకూడా ఈ సంస్థలో సాగుతున్నాయి.

మెత్తని ఉప్పు, పాడి పరిశ్రమలో ఉపయోగించే ఇప్పు,ఎ.ఆర్. సోడియం క్లోరైడ్, బి సి సోడియం క్లోరైడ్‌ల తయారీకి యీ సంస్థ రసాయనికి పద్ధతులను రూపొందించింది. ఈ సంస్థే పాడి పరిశ్రమలో ఉపయోగించే ఉప్పునూ, సోడియం క్లోరైడునూ భారీ యెత్తున ఉత్పత్తిస్తూ పరిశ్రమలకు అందజేస్తోంది.

ఈ సంస్థ భావనగర్‌లో ప్రయోగాలు సాగించేందుకూ, రైతులకు ప్రదర్శించి చూపేందుకు ఒక ఉప్పు మడిని కూడా ఏర్పాటు చేసింది. సాగర జలాల నుంచి ఉప్పును తయారు చేయడంలో యంత్రాల వాడుకకుగల అవకాశాలను గురించి కూడా యీ సంస్థ ప్రయోగాలు సాగిస్తోంది. భారత వాతావరణ పరిస్థితులకనువైన సాధన సామగ్రులను రూపొందించేందుకు యీ ప్రయోగాలు తోడ్పడుతాయి.

రసాయనిక పరిశ్రమలకు ముడి పదార్థాలు

ఈ సంస్థకు సమీపంలో ఏర్పాటు చేయబడిన ఉప్పు మడిలో శాస్త్రీయ పద్ధతులలో ఉప్పును ఉత్పత్తి చేయడమెలాగో రైతులకు ప్రదర్శించిచూపుతున్నారు. అంతేకాదు, ఉప్పు మళ్ళ నుంచి ఉప్పుకు తోడు యితర ఉపోత్పత్తులను సాధించేందుకు కూడా కృషి జరుగుతోంది. సముద్రజలాల నుంచి దేశీయ ఉప్పు జలాలనుంచి ఉప్పుకు తోడు పొటాసియము క్లోరైట్, పొటాసియము సల్ఫేట్, కాల్షియం కార్బొనేట్, జిప్సం, మెగ్నీషియం, సల్ఫేట్, మెగ్నీషియం క్లోరైట్, సోడియము సల్ఫేట్, సోడియం కార్బొనేట్ వంటి అనేక రాసాయనికాలు లభ్యమవుతాయి. ఇవన్నీకూడా వివిధరాసాయనిక పరిశ్రమలకు ముడి పదార్థాలుగా వినియోగపడతాయి.

ఈవిధముగా దేశములో రాసాయనిక పరిశ్రమల అభివృద్ధికి యీ సంస్థ కృషి దోహదము చేస్తోంది.

ఉప్పు మళ్ళలో ఉప్పుపలుకులు ఏర్పడిన తరువాత మిగిలిన చమురు పదార్థములో పొటాసియము ఉప్పులు అధికముగా లభ్యమవుతాయి. సాలీనా 900 టన్నుల పొటాసియం క్లోరైట్, 8100 టన్నుల మెగ్నీషియం సల్ఫేటు ఉత్పత్తి చేయగల శక్తిగల ఒక యంత్రాగారాన్ని ఈ సంస్థ శాండ్లావద్ద నెలకొల్పింది.

పొటాషియం క్లోరైడు, మెగ్నీషియం సల్ఫేటు, సోడియం సల్ఫేటును ఉత్పత్తి చేసే దుకు యీ సంస్థ తూత్తుకుడిలో మరో యంత్రాగారాన్ని నెలకొల్పుతుంది దీని ప్రభుత్వ వ్యాపార సంస్థ పెట్టబడిని సమకూరుస్తోంది.

సముద్రజలాల నుంచి మంచి నీరు

సముద్ర జలాలను శాగేందుకు పనికివచ్చే మంచి నీరుగా మార్చాలని మానవుడు అనాదిగా కంటున్న కలల సాఫల్యానికి యీ సంస్థ శాస్త్ర పరిశోధనలు సాగిస్తోంది. వివిధ దేశాలలో యీ రంగంలో గణనీయమైన కృషి సాగింది. దేశంలో వివిధ కేంద్రాలలో సముద్ర జలాల రసాయనిక సంయోగాన్ని గురించి పరిశోధనలు సాగుతున్నాయి.

సముద్ర జలాలను సేద్యానికి ఉపయోగించే విషయమై కూడా పరిశోధనలు జరుగుతున్నాయి. కొన్ని రకాల గోధుమ, వరి, పెసర, అవిసె విత్తనాల మళ్లలో యిందుకు సంబంధించిన ప్రయోగాలు జరుగుతున్నాయి.

సముద్రంలో లభించే వాచు రసాయనిక సంయోగాన్ని గురించి కూడా యీ సంస్థ దాదాపు మూడేళ్ళ క్రితం పరిశోధనలు పారంభించింది. దాదాపు 2 వేల రకాల సముద్రపు నాచు నేకరించబడింది. సముద్ర నాచు నుంచి వివిధ రకాల రసాయనికాలను రాబట్టడానికి శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయి.

ఈ విధంగా స్వాతంత్ర్య సిద్ధి అనంతరం, దేశంలో నెలకొల్పబడిన వివిధ పరిశోధనాలయాల వలెనే, యీ పరిశోధనా సంస్థ కూడా, దేశంలో సాంకేతిక విజ్ఞానాభివృద్ధికీ, తద్వారా ఆర్థిక శ్రేయస్సుకూ అనల్పమైన దోహదం కూర్చుతోంది.

తప్పిపోయినారు

కాలూకా ఎల్లారెడ్డి. గ్రామం సద్దులపురం నివాసుడగు జీలకర్ర పోశయ్య, వయస్సు 50 సంవత్సరంలు ఛాయలపు నెత్తిలో వెండ్రుకలు లేవు బక్కగడవు. గోధుమరంగు మీసము, తెల్ల ధోతి నడుముకు వెండి గొలుసు, 5 1/2 ఫీట్ల ఎత్తయినవారు మనస్తిమితం లేక 18 వ తేది నుండి తప్పిపోయినారు. యెవ్వరికి కనిపించినా పై గ్రామంలో అప్పజెప్పిన వారికు తగిన బహుమతి ఇవ్వబడును.

ఇట్లు

జీలకర్ర నారాయణ

సెంట్రల్ రైల్వే

నోటీసు

సికింద్రాబాద్ పార్సెల్ ఆఫీసు నోటీసు బోర్డుపై ప్రదర్శించిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ పార్సెల్ ఆఫీసువద్ద పడియున్న (21 లేయాకు కేసులతో సహా) ఎవరికీ హక్కు లేక ఎవరికీ చెందనటువంటి పార్సిళ్ళు భారతాధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేల చట్టం 55, 56 సెక్షన్స్ ప్రకారం 1-11-1964 తేది ఆదివారము ఉ॥ 10-00 గంటలకు బహిరంగ వేలం ద్వారా అమ్మబడును. వేలమునకు ఉంచబడిన వస్తువులయొక్క సరియైన రకము పరిమాణము లేక వస్తువుల మొత్తమునకు రైల్వే అధికార వర్గమువారు ఎట్టి బాధ్యత వహించరు. మరియు వేలమునకు ఉంచబడినవస్తువులలో దేనికైనను వేలమునకు ఉంచకుండా నిలిపివేసే అధికారము వారికి కలదు. వేలము చేయబడు వస్తువులు సికింద్రాబాద్ పార్సెల్ ఆఫీసువద్ద కార్యాలయము పనిచేయు వేళలయందు వేలపు తేదీకి రెండు రోజులు ముందు తనిఖీ కొరకు ఉంచబడును.

నేటి రాత్రి

జూపిటర్స్:

మనోహర

(తెలుగు) (కొత్త ప్రింటు)

కా॥ సివాజి, సదాశివరావు, కన్నాంబ, గిరిజ,

దర్శకత్వం:

యల్. వి. పర్‌షాద్.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2.00, 6.00, 9.30.

ఎస్. ఎస్. ఎ. పి రిలీజ్.

8వ వారం!

ఫిల్మాసియాస్:

దూజ్-క-చాంద్

కా॥ అశోక్ కుమార్, భారత్‌భూషణ్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్, ఉల్లాస్, మురాద్, తివారి,

దర్శకత్వం: నితిన్ బోస్

సంగీతం: రోషన్

పాటలు: సాహిర్.

నారంగ్- హైదరాబాద్

ఆటలు: 3.30, 6.30, 9.30.

—విజయ రిలీజ్.

పాయిగా ఖుర్షీద్‌జాకు చెందిన

ఫలవంతమైన, సారవంతమైన

3 గార్డెన్ల వేలం ఉమ్మకం

ద్రాక్షపంటకు తగియున్న దానిని

దిల్‌దారున్నిసాబేగం వెర్సెస్ హిమయత్ నవాబ్‌జంగ్‌ల మధ్యన కేసు నెం: 14 ఆఫ్ 1958 లో పాయిగా ఖుర్షీద్‌జా కమీషనర్ ద్వారా హైకోర్టు ఉత్తర్వుప్రకారం:-

1. 17-10-64 శనివారం ఉ॥ 10-30 కు బాగ్ తోలిచౌక్, 8 వైపుల ప్రహరీ, ఒక వైపు గండిపేట బాలావుండి గదులు, మంచినీటి బావితో వున్నట్టిది.

2. 19-10-64 సోమవారం ఉ॥ 10-30 కు మీరాలం ట్యాంక్‌కు వెళ్ళే నిమెటురోడ్ పైన వున్న గుల్ బాగ్ పురానాపూల్ బాగా నిర్మించబడిన రెండు ఇండ్లు మరియు 2 బావులతో వ్యవసాయముతో వున్నట్టి సుమారు 8 ఎకరముల 24 గుంటల విస్తీర్ణం గలది.

3. అదేరోజు సా॥ 3-0 గం॥ బాగ్ నరూర్‌నగర్, అన్ని వైపుల ప్రహారీవుండి బావికలిగి సుమారు 8 ఎకరముల విస్తీర్ణంతో హాకీంనారాయణ్ దాస్ బంగ్లా ఎదుట వున్నట్టిది.

పైన పేర్కొన్న 3 బాగ్‌లు విడిగా ప్రదేశములలో ఎక్కువ పాటదారుకు వేలం చేయబడును.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైద్రాబాద్. ఫోన్: 44111.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd.,Golkonda

రెండవ క్రికెట్ టెస్టుమ్యాచ్:—

భారత జట్టు విజయం

పటౌడీ నవాబ్, మంజ్రేకర్, బోర్డేల ప్రతిభావంతమైన క్రీడా నైపుణ్యం

బొంబాయి, అక్టో 16

నిన్న ఇక్కడ అంతమైన రెండవ క్రికెటు టెస్టుమ్యాచ్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా జట్టుపై ఇంకా రెండు వికెట్లు ఉండగానే విజయము సాధించింది. అతిజాగరూకతతో జట్టు నాయకుడు పటౌడి నవాబు చేసిన 68 పరుగులు, ఓర్పు నిదానములతో "వెనకటి తరము" క్రికెట్ ఆటగాడు మంజ్రేకర్ సాధించిన 89 పరుగులు, ధైర్యసాహసాలతో చందూబోర్డే కొట్టిన 80పరుగులు భారత విజయాన్ని సాధ్యం చేశాయి.

40,000 మంది ప్రేక్షకులు దసరా పండగను అతిఉత్సాహకరమైన, సస్పెన్సుతోకూడిన క్రికెటు ఆటను తిలకిస్తూ గడిపారు. కడపటి నిమిషము వరకు ఆట ముగింపు డోలాయమానముగానే ఉండింది.

నిన్న ఆట మొదలయ్యేసరికి భారత జట్టు ఏడు వికెట్లతో 150 పరుగులు సాధించవలసియుండి ది. కాని మొదటి 75 నిమిషములలో సురీందర్ సర్దేశాయ్, హనుమంత్‌సింగుల వికెట్లు పడిపోవడముతో పరిస్థితి క్లిష్టముగా తగిలింది.

పటౌడి నవాబు, మంజ్రేకర్‌లు లంచికి 45 నిమిషాలుండగా ఆట మొదలెట్టారు విజయానికి 182 పరుగులు సాధించవలసిఉండినది. అతిజాగ్రత్తగా, నిదానముగా పరుగులు చేయడము ప్రారంభించారు. ఆస్ట్రేలియా ఫీల్డింగు అత్యున్నతస్థాయిలో ఉండింది. పరుగులు అతికష్టముగా ఇవ్వబడుతున్నాయి. వీరద్దరూ బౌలింగు చాల నైపుణ్యంతో సాగింది. ఆస్ట్రేలియా జట్టు నాయకుడు సింప్సను తనబౌలర్ల నందరినీ త్వరితంగా మారుస్తూ వచ్చాడు. కాని భారత ఆటగాళ్ళు టీవేళకు సంయుక్తముగా 98 పరుగులు సాధించారు.

కాని టీవేళ బహుబాగారి నిష్క్రమించగతకు భంగముకలిగించింది. తరువాత మొదటి వోవరులోనే మంజ్రేకర్. తరువాత కోద్దిసేపులోనే పటౌడి నవాబు అవుటయ్యారు కాని చందూబోర్డే చాల ఆత్మ విశ్వాసముతో ఆట ఆడటము మొదలుపెట్టాడు. ఇందరు జిత్‌సింగు పరుగులుచేయడము బోర్డేకు వదలిపెట్టి, తనవిధిను శ్రద్ధముగా పాడుకోవటములోనే నిమగ్నుడయ్యాడు బోర్డే నెమ్మదిగా పరుగులు చేస్తూ ఇంకా విజయానికి ఆరుపరుగులు కావాలనగా ఒకఫోరు కొట్టాడు వెంటనే ఇంకొక ఫోరు కొట్టి భారత విజయాన్ని నిజంచేశాడు. సరిగ్గా 4-30 గంటలకు ప్రాబోర్న్ స్టేడియము ప్రేక్షకులవిజయ ధ్వానాలతో మారుమ్రోగింది.

ఇంతవరకు జరిగిన రెండు టెస్టు మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా, భారత దేశము చెరియొకటి గెల్చాయి. మూడవ టెస్టు మ్యాచ్ రేపు కలకత్తాలో ప్రారంభమవగలదు.

భారతజట్టు విజయముపై ప్రధాని లాల్‌బహద్దురుశాస్త్రి, కేంద్ర విద్యామంత్రి శ్రీ ఛాగ్లా జట్టు నాయకునికి అభినందన సందేశాలు పంపారు.

మధ్యప్రదేశ్‌లో ఐదవ ఉక్కు కర్మాగారం

కేంద్రానికి అభ్యర్థన

భోపాల్, అక్టో 16

మధ్యప్రదేశ్‌కు చెందిన బస్తర్ జిల్లాలో ఐదవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

సోవియట్ యూనియన్ నుండి తెరవెనుక సమాచారం

న్యూఢిల్లీ, అక్టో 16

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మరియు ప్రభుత్వ నాయకత్వంనుండి కృశ్చేవ్ వైదొలగడంవల్ల కలిగే పరిణామాలు ప్రభావాలను మదింపు వేయడానికై భారత కమ్యూనిస్టు వర్గాలు రైతాంగుండి తెరవెనుక సమాచారంకొరకు ఎదురు చూస్తున్నాయి.

భారత రైతిస్టు కమ్యూనిస్టుల నాయకుడు శాంగే ప్రస్తుతము మ్యాస్కోలో ఉన్నారు. వారు స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాతగాని సోవియట్ యూనియన్‌లోని మార్పులనైజం ఇక్కడివారికి తెలియదు.

పరదబాధితులకు విరాళాలు

హైదరాబాద్, అక్టో 16

కృష్ణా,గోదావరి జిల్లాల వరదబాధితులకై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీ రు. 2500 తమిళనాడు కాంగ్రెసు కమిటీ రు. తెయ్యివిరాళం పంపింది.

ఒలంపిక్ ఆటల పోటీలు;-

హాకీపోటీలో ఇండియా గెలుపు

హాంకాంగ్‌పై ఆరుగోల్సు; 'బి' బృందంలో అగ్రస్థానం

టోకియో, అక్టో 16

నిన్న యిక్కడ భారత-హాంకాంగ్ జట్లమధ్య జరిగిన హాకీపోటీలో భారత జట్టు 6 గోల్సుకొట్టి విజయం సాధించింది. హాంకాంగు జట్టు ఒక్క గోలు కూడ చేయలేదు.

ఈ విజయముతో భారత దేశము తన మూడవ స్థానము నుండి ప్రథమ స్థానాన్ని చేరుకున్నది. కాని ప్రతిపక్షపు బలహీనత, భారత క్రీడాకారుల క్రీడా నైపుణ్యం దృష్ట్యా యింకా యెక్కువ గోల్సు కొట్టి యుండవలసినది.

కాని రేపుమలేషియాతో జరగగల మ్యాచ్‌లో భారతజట్టు సామర్థ్యము బయటపడగలదు. విజయం సాధిస్తేనే తన అగ్రస్థానాన్ని సుస్థిరము చేసుకోగలదు.

నిన్న "బి" బృందపజాలతో జరిగిన ఇతర పోటీలలో హాలెండు బెల్జియంను 4-0 స్కోరుతోను, స్పెయిన్ కెనడాను 8-0 స్కోరుతోను ఓడించాయి. జర్మనీ-మలేషియా పోటీ ఏ పక్షము గోలు కొట్టకుండానే "డ్రా" అయినది

"ఎ" బృంద పజాలలో జరిగిన మ్యాచ్‌లలో పాకిస్తాన్ బ్రిటన్‌ను 1-0 స్కోరుతోను, కెన్యా ఆస్ట్రేలియాను 1-0 స్కోరుతోను, జపాను న్యూజిలాండును 1-0 స్కోరుతోను ఓడించాయి.

నేడు "బి" బృందపజాలలోమ్యాచ్‌లులేవు. "ఎ" బృందపజాలలో జరిగిన పోటీలో పాకిస్తాన్ దక్షిణ రొడీషియాను 6-0 స్కోరుతోను. జపాను కెన్యాను 2-0 స్కోరుతోను, ఆస్ట్రేలియా న్యూజీలాండును 2-1 స్కోరుతోను ఓడించాయి.

కుస్తీ పోటీలు

ఫెదర్‌వెయిట్ తరగతికి చెందిన భారతీయమల్లుడు బందుపాటిల్ నేడు జరిగిన గ్రీకో-రోమన్ పద్ధతి కుస్తీ పోటీలనుండి నిష్క్రమించాడు. ఇతడు రెండు పోటీలలో బెల్జియమ్‌కు చెందిన జె. మూయిస్ చేపాయింట్లపైన, పోలెండుకు చెందిన మాకియోచ్‌చేను ఓడింపబడినాడు.

ప్లయ్‌వెయిట్ తరగతికిచెందిన మరో భారతీయమల్లుడు మాల్యా బల్గేరియా దేశస్థుడు ఎంజల్ కరెజోవ్‌తో నేడు జరిగిన గ్రీకో-రోమన్ పద్ధతి కుస్తీ పోటీలో డ్రా సాధించాడు.

ఫ్రీస్టయిల్ కుస్తీ పోటీలలో ప్రతిభ చూపించి బాంటమ్ వెయిట్ తరగతిలో అరవస్థానాన్ని సాధించిన భారత కుస్తీ యోధుడు బిషంబర్‌సింగ్ నేడు గ్రీకో-రోమన్ పద్ధతి కుస్తీలలో మొదటి రౌండు పోటీలో మెక్సికో దేశస్థుడు రూయిజ్ ఒపెజ్‌ను పాయింట్లపై ఓడించాడు.

లైట్ హెవీవెయిట్ తరగతికిచెందిన భారత మల్లుడు మారుతిమానె తన మొదటిరౌండుపోటీలో హంగరీ దేశీయుడు ఫెరెంక్‌తో ఓడింపబడ్డాడు.

పతకముల వివరములు

నేడు ఒలంపిక్ ఆటలపోటీల కార్యక్రమము ముగిసేసరికి వివిధ దేశాలు సాధించిన స్వర్ణపతక, కాంస్య పతకముల వివరములు, మొదటి పది స్థానములలో నున్న దేశములని.

అమెరికా	19-11-12	
రష్యా	9-7-11	
జపాను	4-0-8	
హంగరీ	3-4-2	
పోలండు	3-2-3	
జర్మనీ	2-9-3	
బ్రిటన్	2-3-0	
ఆస్ట్రేలియా	2-2-4	
బల్గేరియా	2-2-1	
రుమేనియా	2-0-0	

నేపాలులో బంగారం లభించే ప్రదేశాలు

ఖాట్మండు, అక్టో 16

కాయ్ గండకి మరియు పశ్చిమ నేపాల్‌లోని మరి ఆరు నదుల లో బంగారు రేణువులుగల ముడిపదార్థం లభ్యమవుతున్నటులు కనుగొనబడింది. కొన్నిచోట్ల ఈ ముడిపదార్థం అధికముగా లభ్యమవుతున్నది గూడా. మరికొన్ని రకాల లోహ పదార్థాలు గూడా ఈ నదీ ప్రాంతాలలో లభ్యమవుతున్నదట.

విశ్వసంస్కృతి-దర్శనం

విదేశ విద్యార్థులకు శిబిరం

సమయం రాత్రి పన్నెండు గంటలు ప్రదేశం. ప్రకృతి శోభకు పన్నెత్కెక్కిన శ్రీనగరులో సుందరదాల్ సరస్సులో ఒక చిన్న లంక. గుడారాలలో కోలాహలం. సంగీత నృత్య కార్యక్రమాల సందడి. భారతదేశంలో ఉన్నత విద్యాభ్యాసానికి వచ్చిన పలు విదేశాలకు చెందిన విద్యార్థులు వేసవి సెలవులలో కాశ్మీరులో శిబిరం ఏర్పాటు చేసుకున్నారు. తమతమ దేశాలసంగీత నృత్య వారసత్వ సంపదను యితర దేశాలవారికి ఎరుక పరిచేందుకు ప్రదర్శనలిస్తున్నారు.

మే-జూన్ నెలలలో దాదాపు ఆరు వారాలపాటు నిర్వహించబడింది ఈ శిబిరం. దాదాపు ప్రతిరోజూ రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమ సందడే. స్థానికులు కూడా హెచ్చుమంది యీ కార్యక్రమాలకు హాజరవుతూ వుంటారు.

ప్రపంచంలో వివిధదేశాల ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలూ, సాంస్కృతిక సంపద-వీటిని గురించి, ఎన్నో గ్రంథాలు చదివినా లేదా ఎంతో విస్తృతంగా విదేశ పర్యటన జరిపినా తెలియరాని అంశాలు ఒక్కసారి, యీ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన వారికి అవగతమవుతాయి.

ఈ శిబిరానికి 120 మంది విదేశ విద్యార్థులు హాజరయ్యారు. వారిలో అయిదింట రెండు వంతుల మంది ఆఫ్రికా ఖండంనుంచి వచ్చిన విద్యార్థులే వారందరూ "నేనూ, నాదేశం" అనే శీర్షికతో తమ దేశ చరిత్రను గురించి, సంస్కృతిని గురించి, సమాజ సంపదను గురించి, లక్ష్యాలూ, ఆశయాలను గురించి ప్రవచించి, యితర దేశస్థులకు తమ దేశ పరిచయం

సమయంలో తమ దేశాన్ని గురించి యింకా హెచ్చుగా వివరాలు తెలియజేస్తారు,

అనేకమంది విదేశ విద్యార్థులు భారతదేశంలో వివిధ ఉన్నత విద్యాలయాలలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు వారికి భారతీయ సంస్కృతిని ఎరుక పరిచేందుకూ, భారత విద్యార్థులు విదేశీ సంస్కృతులను గురించి తెలుసుకునేందుకూ వీలుగా భారత సాంస్కృతిక సంబంధాలు సమితి ఏటేటా ఒక నెలపాటు వేసవి శిబిరాల నేర్పాటు చేస్తోంది.

విదేశాలలో సాంస్కృతిక సంబంధాలను నెరపుకునేందుకూ లేదా పునరుద్ధరించి, పటిష్ఠం చేసేందుకూ స్వయంపాలనాధికారంగల యీ సమితి 1949లో నెలకొల్పబడింది. ఈయేడాది అట్టి రెండు శిబిరాలు కాశ్మీరులోనూ ఒక శిబిరం దక్షిణాదిన పర్వతవిశ్రాంతి కేంద్రమైన ఉదకమండలంలోనూ, మరో శిబిరం ఢిల్లీకి దాదాపు రెండు వందలమైళ్ళ ఉత్తరాలవున్న మసూరీలోనూ ఏర్పాటు చేయబడ్డాయి.

కాశ్మీరులో ఏర్పాటు చేయబడిన రెండు శిబిరాలలోనూ దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు వీరిలో 50 మందికి పైగా ఉగాండా. టాంగానీకా, జాంజిబారు, కీన్యా, ఇథియోపియా, సియారాలియోన్ మొదలయిన ఆఫ్రికాదేశాలకు చెందినవారు, మలేషియా, సింహళం, నేపాలు వియట్‌నాం, లావోస్, బర్మా మొదలయిన ఆసియా దేశాలకు చెందినవారూ, బ్రిటను, అమెరికా, జర్మనీ మొదలయిన పాశ్చాత్య దేశాలకు చెందినవారు కూడా వీరిలో ఉన్నారు. విదేశ విద్యార్థులలో 17మంది స్త్రీలు న్నారు. వీరికితోడు దాదాపు 12

యీ శిబిరాలకు హాజరయ్యారు.

ఈ శిబిరాల నిర్వహణకు భారత సాంస్కృతిక సంసంధాల సమితి ఆర్థిక సహాయం చేస్తోంది. ప్రభుత్వ స్కాలరుషిప్పుపై విద్యాభ్యాసం చేస్తున్నవిదేశ విద్యార్థులకు యీ సమితి ప్రయాణపు ఖర్చులు కూడా యిస్తోంది.

ఈ శిబిరంలో ఉదయం 8 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమై అర్ధరాత్రి సమాప్తమవుతాయి. ఈ విద్యార్థులు రెండువారాలు శ్రీనగరులోనూ ఒకవారం పహల్‌గాంవ్‌లోనూ, ఒకవారం గుల్మార్గులోనూ గడిపారు. పరిసరాల్లోని సుందర దృశ్యాలను చూసివచ్చారు.

కాశ్మీరులో ఏర్పాటైన యీరెండు శిబిరాలూ జయప్రదంగా ముగిసాయి. ఈ శిబిరం జ్ఞాపకాలు మధుర స్మృతులను విదేశ విద్యార్థులు జీవితాంతం మననం చేసుకుంటూనే వుంటారు. భావితరం నాయకుల మధ్య సామరస్య, సౌమనస్యాలను పెంపొందించడంలో యీ శిబిరాలు ఉత్తమదోహదము కూర్చాయనడంలో అతిశయోక్తి లేదు.

కరీంనగరంపట్టణంలోని కల్లు, సారా దుకాణాలు తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కరీంనగర్, అక్టో 16

కరీంనగరం పట్టణం మధ్యలోగల కల్లు మరియు సారా దుకాణాలను తొలగించవలసిందిగా కరీంనగర్ ప్రజలు ప్రభుత్వానికి కోరారు.

కె. రాజారాం ఎం-ఎల్-ఏ-నాయకత్వములో ఈసందర్భంగా ఒక మెమొరాండం ప్రజల తరపున కలెక్టరుకు

హెచ్చరిక!!

ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయుట యేమనగా:

నా సోదరుడు, నవాబు దోస్తు మహమ్మద్‌ఖాన్, జాగీరుదారు, పాకిస్తాన్ ముస్లిం లాడ్జి, కింగ్‌కోటిరోడ్, మా పూర్వులు సంపాదించినట్టియు, వారివల్ల మాకు సంక్రమించి, మా యిరువురకు హక్కుకు క్రములు గలిగినట్టియు, రంజాన్‌పురాలో చందూలాల్ బారాదరికి చెందుకనున్నట్టియు, చుట్టును ప్రహరిగోడలు గల మాయి టి నివేశనస్థలమునకు, తానే వారసుడు, హక్కుదారు అయినట్లు, ప్రకటించుకొనుచు, దానిని వినిమయ విక్రయాదుల ద్వారా అన్యాక్రాంతముజేయు ప్రయత్నములో నున్నట్లు, తెలియవచ్చినది. సదరు నవాబుసాహెబుకు, పై నివేశ స్థలమును నాయెరుక, ఒప్పుదలలేకుండా, ఎట్టివిధముగను అన్యాక్రాంతము జేయుటకు హక్కులేదని యిందుమూలకముగా తెలుపుచున్నాను.

కాన, ఎవ్వరును, నా వ్రాతమూలకమైన సమ్మతి ఒప్పుదలలేకుండా సదరు స్థలము విషయమై, సదరు నవాబుసాహెబ్‌తో ఎట్టిచర్యలు తీసికొనకూడదు. ఇందుకు వ్యతిరేకముగా, ఎవరైన జరిపించినచో, ఆ చర్యలవలన గలుగబోవు నష్టములకెల్లను వారే బాధ్యులగుదురు.

లేటు మహమ్మదు ఇబ్రహింఖాను, కుమార్తె
నవాబు దోస్తు మహమ్మద్‌ఖాన్,
సోదరియగు, షాహజాదీబేగం

సాదికుబాగ్, టోలిచౌక్.

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

నెం 205/PRS/A. తేది: 14-10-64

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరుకాబడిన కంట్రాక్టర్ల నుండి ఈ దిగువ పనులను నిర్వహించుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను కమిషనర్‌గారిపేర ఈ క్రింద పంతకము చేసిన వారి కార్యాలయమునకు 24-10-64 తేదీ సా॥ 4-00 గంటలకుగాని లేక అతకు పూర్వము గాని అందునట్లు పంపవలెను. ఈ టెండర్లు అదేరోజు సా॥ 4-30 గంటలకు తెరువబడును.

టెండర్లను స్పష్టముగాను మరియు విశదముగాను వ్రాయవలెను. మునిసిపల్ కమిషనర్‌కు తక్కువ టెండరును అంగీకరించవలసిన బాధ్యత లేదు. టెండరు షెడ్యూలు మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ లైబ్రరి విభాగము నుండి పొందగలరు.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేట్ మొత్తము	2 1/2% ఎర్నెస్టు పైకము	పూర్తి చేయవలసిన కాలము
		రు.	రు.	
1.	సోమాజిగూడ లోని రాజ్ భవనముముందర పాబాద్ రాళ్లను వరచుట.	42260/-	1062/-	6 మాసములు
2.	నాంపల్లి రైల్వేస్టేషన్‌నుండి పబ్లిక్‌గార్డెన్ మొదటిగేటు వరకు సి.సి. బెరమ్స్‌వేయుట	85000/-	875/-	5 ,,
3.	పబ్లిక్‌గార్డెన్ మొదటిగేటు నుండి బర్మాషెల్ పెట్రోలు పంపు వరకు సి. సి. బెరమ్స్ వేయుట.	85000/-	875/-	5 ,,
4	బర్మాషెల్ పెట్రోల్ పంపు నుండి శాసనసభ హాల్ వరకు సి. సి బెరమ్స్ వేయుట.	85000/-	875/-	5 ,,
5.	నాంపల్లి రైల్వేస్టేషన్ నుండి పటేల్ విగ్రహము వరకు ఫుట్ పాత్ మీద పాబాద్ రాళ్లను వరచుట.	85000/-	875/-	5 ,,
6.	ఖైరతాబాద్ దగ్గిర తుమ్మల్ ఖస్తి వద్ద అస్ఫాల్టు రోడ్డు వేయుట.	16900/-	423/-	4 ,,
7.	ఖైరతాబాద్ దగ్గిర చింతల్ ఖస్తి వద్ద ఇంటి నెం: 6-1-307 నుండి అస్ ఫాల్టు రోడ్డు వేయుట.	12190/-	305/-	3 ,,
8.	సోమాజిగూడ వద్ద జిల్లా పరిషత్ కార్యాలయము ముందర నల్లకార్ రోడ్డు వేయుట.	10700/-	268/-	3 ,,
9.	అమీర్‌పేటనుండి సనత్‌నగర్ వరకు అస్ ఫాల్టు రోడ్డు వేయుట.	10000/-	250/-	,, ,,
10.	రిసాలా అబ్దుల్లా వద్ద డబ్ల్యు. యస్ పోస్టుకు అస్‌బెస్టాస్ షెల్టర్ వేయుట.	8240/-	206/-	,, ,,
11.	చిరాగల్లి లేన్ దగ్గిర ఫతే సుల్తాన్ భవనము ముందర అస్ ఫాల్టురోడ్డు వేయుట.	6880/-	160/-	,, ,,
12.	జియాగూడ స్లాటర్‌హౌస్ (కసాయి ఇల్లు) లో పాయి ఖానాలకు డ్రెయినేజీ మరమత్తులు కురియు మోండాలో నీరు సర్‌ఫరా చేయుటకు మరమ్మతులు.	8800/-	88/-	2 మాసములు

(సం) సయ్యద్ ఫరీదుద్దీన్ అలీ

సి. టి. ఇంజనీర్,

మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబా